



# PRAJA PRASHNA ప్రజాప్రశ్న




సంపుటి: 5 సంచిక: 46, పేజీలు - 08
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
ఆదివారం, జులై 20, 2025 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**- అమిత్ షా వెల్లడి**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** 2027 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ శరవేగంగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ, 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు.

2లో..

## రూ. 263 కోట్లు పలికిన డైనోసార్ శిలాజం

**- శిలాజాన్ని వేలం వేసిన సోథ్ బీ సంస్థ**



**న్యూయార్క్ (ప్రశ్న న్యూస్)** న్యూయార్క్ నగరంలో ఒక పురాతన డైనోసార్ శిలాజాన్ని వేలం వేయగా అది 30.5 మిలియన్ డాలర్లకు అమ్ముడుపోయింది. భారతీయ కరెన్సీలో దీని విలువ సుమారు రూ. 263 కోట్లు. సోథ్ బీ సంస్థ ఇటీవల నిర్వహించిన అరుదైన వస్తువుల వేలంలో ఈ డైనోసార్ శిలాజం కూడా ఉంది. దీనికి వేలం నిర్వహించగా ఊహించని రీతిలో భారీ ధర పలికింది. ప్రపంచంలోనే అత్యంత విలువైన డైనోసార్ అస్థిపంజరాలలో ఇది మూడవదిగా నిలిచింది.

2లో..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయం సాధిస్తాం

**- ఉప ఎన్నికలో గెలుపుపై ధీమా**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ గత నెలలో మృతి చెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక రానుంది. ఈ ఉప ఎన్నికలో గెలుపుపై అన్ని పార్టీలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. తాజాగా మహేశ్ కుమార్ గౌడ్

2లో..

## తెలంగాణ స్కూళ్లలో ఇకపై నో బ్యాక్ బెంచ్

**- ఓ సినిమా నుంచి స్ఫూర్తి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సాధారణంగా క్లాసు రూముల్లో బ్యాక్ బెంచ్, ఫ్రంట్ బెంచ్ అని పిలుస్తుంటారు. బ్యాక్ బెంచ్ లో కూర్చొన్న విద్యార్థులకు అంత ప్రతిభ ఉండదని సరిగ్గా చదవని విద్యార్థులే వెనుక బెంచ్ లో కూర్చొంటారని కొందరి అభిప్రాయం. అలాగే టీచర్ చెప్పే పాఠాలు ఆసక్తిగా వినని కొంత మంది విద్యార్థులు బ్యాక్ బెంచ్ లో కూర్చుని తమకు ఇష్టం వచ్చిన సబ్జెక్ట్ చదవడమో.. కొంత మంది మొబైల్ చూడటమో, మరి కొంత మంది ముచ్చట్లు పెట్టడమూ చేస్తుంటారు. అయితే ఇకపై తెలంగాణలోని పాఠశాలల్లో అలాంటి అవకాశం లేదన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే బ్యాక్ బెంచ్ సీటింగ్ కు స్వస్తి చెప్పి యూ టైప్ సీటింగ్ విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.
మలయాళంలో ఓ చిత్రం ఇప్పుడు ట్రెండింగ్ అవుతోంది. అదే స్థానార్థి శ్రీ కుట్టన్. ఈ మూవీలో బ్యాక్ బెంచ్ విధానం కాకుండా యూ ఆకారపు సీటింగ్ విధానం గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. తరగతి గదిలో ఈ విధానంలో కూర్చోబెడితే విద్యార్థుల మధ్య అసమానతలను

2లో..



# కమలంలో కుమ్ములాట

## కేంద్ర మంత్రిపై ఈటల తీవ్ర ఆరోపణలు

- శామీర్‌పేటలో ఎంపీ ఈటెల కార్యకర్తల సమావేశం
- తాను పదవుల కోసం మాత్రం పార్టీ మారలేదన్న ఈటల రాజేందర్
- కేసీఆర్‌కు మొహమాటం లేకుండా నా నిర్ణయాలు చెప్పేవాడినన్న ఈటల
- తన ఓటమికి చాలామంది కుట్రలు చేశారన్న ఈటల రాజేందర్
- ఇకపై స్ట్రీట్ ఫైట్ కాదు, స్ట్రయిట్ ఫైటే ఉంటుందన్న ఈటల
- కార్యకర్తలకు కచ్చితంగా అండగా ఉంటానన్న రాజేందర్



2లో..

## 42 దేశాలు తిరిగొచ్చారు కానీ, మణిపూర్ కు వెళ్లలేదు

**- ప్రధాని మోదీపై ఖర్గే ఫైర్**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 42 దేశాలను సందర్శించిన ప్రధాని మోదీ, అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మణిపూర్ రాష్ట్రాన్ని మాత్రం ఇప్పటివరకు సందర్శించలేకపోయారని ఎద్దేవా చేశారు. మణిపూర్‌లో గత కొంతకాలంగా హింసాత్మక సంఘటనలు,

2లో..

## ఎక్స్-59 పేరిట వినూత్న విమానం

**- గరిష్టంగా గంటకు 3,045 మైళ్ల వేగంతో ప్రయాణం**



నాసా (ప్రశ్న న్యూస్) అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా కొత్త రకం విమానాన్ని అభివృద్ధి చేస్తోంది.

2లో..

## 2019 ఎన్నికల ముందు నేను మోసపోయాను

- తిరుపతిలో సీఎం చంద్రబాబు పర్యటన
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి హాజరు
- పరిసరాలే కాదు, సమాజం కూడా క్లీన్ గా ఉండాలని వెల్లడి
- ఇంట్లో చెత్తను ఊడ్చినట్టే రాజకీయ నేరస్తులను కూడా ఊడ్చిపారేయాలని పిలుపు



తిరుపతి (ప్రశ్న న్యూస్) ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం తిరుపతిలో పర్యటించారు. నగరంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. పరిసరాలే కాకుండా సమాజం కూడా క్లీన్ గా ఉండాలన్నారు. "రాజకీయాలు కలుషితమయ్యాయి. నేర చరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్తను ఊడ్చేసినట్లుగానే రాజకీయాల్లో ఉన్న మలినాన్ని కూడా క్లీన్ చేయాలి. నేర రాజకీయాలు మనకు

2లో..

## 2026లో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం

**కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్**



వరంగల్ (ప్రశ్న న్యూస్) 2026 నుంచే రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో మానుఫ్యాక్చరింగ్ ప్రారంభం అవుతుందని కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి తెలిపారు. హనుమకొండ జిల్లా కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ

2లో..

## తెలంగాణలో కులగణన సర్వే

# చారిత్రాత్మకం

**- సీఎం రేవంత్ తో ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ కమిటీ భేటీ**

- ప్రభుత్వానికి కుల గణన సర్వేపై నివేదికను సమర్పించిన నిపుణుల కమిటీ
- దేశానికి రోల్ మాడల్ అని కమిటీ అభిప్రాయం
- నివేదికలోని అంశాలు మంత్రిమండలి సమావేశంలో చర్చించాలని నిర్ణయం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో కుల గణన చేపట్టిన తొలి ప్రభుత్వం తమదే అని తెలంగాణ సర్కార్ చెబుతోంది. కులగణనపై అధ్యయనం చేయడానికి ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ తెలంగాణ ప్రభుత్వానికి 300 పేజీల నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు శనివారం సమావేశమయ్యారు. వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ కంచె ఐలయ్య, కమిటీ సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రవీణ్ చక్రవర్తి, ప్రొఫెసర్ హిమాన్షు, నిఖిల్ డే,

2లో..

## హైడ్రా విజయాలతో పాటు సవాళ్లను కూడా ఎదుర్కొంది

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఈ సంవత్సరం విజయాలతో పాటు పలు సవాళ్లను కూడా ఎదుర్కొన్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఈ ఏడాది కాలంలో హైడ్రాపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించామని ఆయన వెల్లడించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్

2లో..

## ఎవరికీ షేక్ హ్యాండ్స్ ఇవ్వొద్దు

**- తెలంగాణ ప్రభుత్వం సంచలన హెచ్చరిక**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో రానున్న ఐదు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంటి ఆవరణలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపింది. దోమల వ్యాప్తి నివారణకు ఇంట్లోని తలుపులు, కిటికీలను దోమ తెరలతో కప్పి వేయాలని సూచించింది. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా వంటి

2లో..

## తెలంగాణ హైకోర్టు సీజేగా అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణస్వీకారం

- తెలంగాణ ఏడో చీఫ్ జస్టిస్ గా ఏకే సింగ్
- ప్రమాణస్వీకారం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- హాజరైన సీఎం రేవంత్, పలువురు మంత్రులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం రాజ్ భవన్ లో అట్టహాసంగా జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సమక్షంలో తెలంగాణ

2లో..

## లిక్కర్ స్కామ్‌లో మిథున్ రెడ్డి అరెస్టు

**- సుదీర్ఘంగా ప్రశ్నించిన తర్వాత సిట్ అధికారుల నిర్ణయం**

- సిట్ ఎదుట విచారణకు హాజరైన మిథున్ రెడ్డి
- దాదాపు 7 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు
- మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసినట్టు కుటుంబ సభ్యులకు సమాచారం



2లో..

# కమలంలో కుమ్ములాట

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీజేపీలో కొత్తగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచందర్‌రావుకు మరో సవాల్ ఎదురైంది. కరీంనగర్ బీజేపీలో ముసలం పుట్టినట్టు కనిపిస్తోంది. గత కొన్ని రోజులుగా కాస్త సైలెంట్‌గా ఉన్న ఈటల రాజేందర్ శనివారం కార్యకర్తలను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. శత్రువుతో కోట్లాడుతామే కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కావలించుకునే కుట్రలు చేయడం తెలియదని అన్నారు. తనపై తన వర్గంపై సోషల్ మీడియాలో ఓ వ్యక్తి దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అన్నింటినీ ఢిల్లీకి పంపే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. రేపటి గెలుపునకు షామీర్‌పేట అడ్డగా మారుతుందని ఈటల అన్నారు. తాను బీజేపీలోకి అడుగు పెట్టే వరకు అక్కడ బీజేపీకి కార్యకర్తలే లేరని చెప్పుకొచ్చారు. తాను వచ్చిన తర్వాత గ్రామగ్రామన పార్టీ బలోపేతం అయిందని చెప్పుకొచ్చారు. అలాంటిది తనను కోవర్ట్ అని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. "రేపటి గెలుపునకు సంకేతం ఇచ్చే అడ్డా షామీర్‌పేట. దాన్ని పట్టుకొని వాడు ఎవడో వాడు సైకోనా? శాడిస్టా? మనిషా? పశువా? వాడు ఏ పార్టీలో ఉన్నాడు? ఎవరి అండతో ఆ ధైర్యం చేస్తున్నాడు? వాడిని ఏనాలి?. బి కేర్‌ఫుల్ కొలికా! మేము శత్రువుతో కొట్లాడుతాం కానీ కడుపులో కత్తులు పెట్టుకొని కావలిచ్చుకునే సంస్కృతి మా రక్తంలో లేదు. " అని వార్నింగ్ ఇచ్చారు.సోషల్ మీడియాలో తప్పుడు కూతలు కూస్తున్న వాళ్లకు సమాధాం చెబుతానని ఈటల అన్నారు. ఇలాంటి వారిని పార్టీ అరికడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లేకుంటే ఎవరికి నష్టమే అర్థంచేసుకోవాలని చెప్పారు."ఎవడెవడు సోషల్ మీడియాలో పెడుతున్నారో, ఏమేమి రెచ్చగొడుతున్నారో, ఏమేమి చేస్తున్నారో మొత్తం పైకి పంపించే ప్రయత్నం చేస్తా. నేను అనుకుంటున్న సంస్కారం ఉందని సభ్యత ఉందని ,ఇట్లాంటి వాటిని అరికడతారని భావిస్తున్నా. అరికట్టకపోతే నష్టపోయేది ఎవరో అర్థం చేసుకోండి. " అని అన్నారు. ఇలాంటి వాళ్ల చరిత్ర ప్రజలకు బాగా తెలుసనని అన్నారు ఈటల. తన పని తీరు ఏంటో కూడా తెలుసునని చెప్పుకొచ్చారు. "ఇలాంటి వారిని నివారించకపోతే నష్టం జరిగేది మాకు కాదు.మాకు ఏం తక్కువ ఉంది. అసలు మీరు ఎవరు. అసలు నీ శక్తి ఏంది. నీ యుక్తి ఏంది, నీ చరిత్ర ఏంది, మా చరిత్ర ఏందిరా, నా జిల్లాకి 2002లో వచ్చినా. జిల్లాకి రెండు సార్లు నేను జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పని చేశా. నేను రెండుసార్లు మంత్రిగా పని చేసినా. నా అడుగుపడని గ్రామాలు లేవు కరీంనగర్ జిల్లాలో. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉదయం పొయ్యి ముట్టిస్తే రాత్రి 12 గంటల కూడా ఆ పొయ్యి ఆరిపోయేది కాదు. ఒక్క హుజరాబాదు ఒక కమలాపూర్ వచ్చినోళ్ళు కాదు బిడ్డ మొత్తం కరీంనగర్ జిల్లా వచ్చేది. పక్క జిల్లాల ప్రజలు కూడా అప్పుడప్పుడు వచ్చిపోయారు.నేను పోని మండలం ఉంటదా నేను మాట్లాడనటువంటి జాతులు ఉంటాయా మీకు మా చరిత్ర తక్కువ తెలుసు కొలికా అని విరుచుకుపడ్డారు.ఈటల రాజేందర్ ఎవరిని ఉద్దేశించి మాట్లాడారనే చర్చ ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో జోరుగా సాగుతోంది. కేంద్రమంత్రిని టార్గెట్ చేస్తూనే ఈటల రాజేందర్ ఇలాంటి కామెంట్స్ చేశారని అంటున్నారు. ఈ మధ్య కాలంలో ఆ మంత్రి తనను ఓడించేందుకు హుజూరాబాద్‌లో కుట్ర జరిగిందని ఆరోపించారు. ఈ కామెంట్స్ వైరల్ కావడంతో ఈటల రాజేందర్‌పై ఒత్తిడి పెరిగింది. ఈటర రాజేందర్ అనుచరులు గత కొన్ని రోజుల నుంచి ఆయనపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. కేందమంత్రిగా ఉన్న వ్యక్తి తమను టార్గెట్ చేసుకొని మాట్లాడుతున్నారని పార్టీలో ఉండాలా బయటకు వెళ్లిపోవాలా చెప్పాలంటూ డిమాండ్ చేశారు. శనివారం ఏకంగా ఈటల ఇంటికే అభిమానులు తరలి వచ్చారు. వారిని ఉద్దేశించి మాట్లాడిన ఈటల ఆ మంత్రిపై విమర్శలు చేసినట్టు కనిపిస్తోంది. స్థానికంగా నాయకులను ప్రోత్సహిస్తేనే రేపటికి గెలుపు ఈజీ అవుతుందని అన్నారు. 2002నుంచి తాను అదే నమ్ముతున్నానని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా హుజూరాబాద్‌లోని ప్రతి గ్రామం, మండలంలో తన అనుచరులే పోటీ చేస్తారని విజయం సాధిస్తారని చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి, మాజీ మంత్రి మధ్య సాగుతున్న ఈ అంతర్గత కుమ్ములాటను కొత్తగా ఎంపికైన స్టేట్ పార్టీ అధ్యక్షుడు ఎలా డీల్ చేస్తారో అన్న ఆసక్తి బీజేపీలో ఉంది.

## 2019 ఎన్నికల ముందు నేను మోసపోయాను

అవసరమా? వాటిని అడ్డుకోలేమా? ప్రజలు ఆలోచన చేయాలి. 2019 ఎన్నికలకు ముందు నేను మోసపోయాను. సాక్షి అని ఒక పత్రిక పెట్టారు. దాంతో చేసేవన్నీ వెధవ పనులే. పేరు మాత్రం సాక్షి. బాబాయ్ గుండెపోటుతో చనిపోయాడని సాక్షిలో వేశారు. సాయంత్రానికి గొడ్డలిపోటు అని డ్రామాలాడారు. చివరకు నారాసుర చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి పత్రికలో రాశారు. ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు. మళ్లీ మళ్లీ మోసం చేస్తే మనం మోసపోవాలా?" అని సీఎం ప్రశ్నించారు.

### చిత్తూరులో పులివెందుల రాజకీయం

ఇటీవల బంగారుపాళ్యం రైతుల దగ్గరకు వచ్చి హడావుడి చేశాడు. మన ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో టన్ను మామిడికి టన్నుకు రూ.12 వేలు ఇచ్చేలా చేసింది. ప్రభుత్వం తరపున రూ.4 వేలు, కొనుగోలుదారులు రూ.8 వేలు చెల్లించే ఏర్పాట్లు చేశాం. రైతుల పరామర్శకు వచ్చి రోడ్లపై మామిడి పండ్లు పోసి పులివెందుల రాజకీయం చేశాడు. హత్యా రాజకీయాలు నా జీవితంలో లేవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని, ప్రజలకు భద్రతకు కల్పించాలని భావించాను. హింసా రాజకీయాలు నా దగ్గర కుదరవు. గత ఐదేళ్లలో ప్రజలకు స్వేచ్ఛ లేదు. ఎన్డీఏ వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారు.

### ప్రాజెక్టులు పూర్తిచేసి రుణం తీర్చుంటా

రాయలసీమకు నీళ్లు తెచ్చింది టీడీపీనే. హంద్రీనీవా, నగరి, గాలేరు, తెలుగుగంగ ప్రారంభించింది ఎన్టీఆర్. తెలుగుగంగ ద్వారా తిరుపతికి నీరు అందించాం. తిరుపతిలో గరుడ వారధి నిర్మించి మేమే. వారధిని అలిపిరి వరకూ తీసుకెళితే, ఆ దుర్మార్గులు మధ్యలో ఆపే ప్రయత్నం చేశారు. అవిలాల చెరువు సుందరీకరణను అడ్డుకున్నారు. రూ.3,850 కోట్లతో హంద్రీనీవా పనులు చేసి నీళ్లు విడుదల చేశాను. త్వరలో కుప్పం వరకూ నీరు అందిస్తాం. వెంకన్న చెంతకు హంద్రీనీవా నీరు వస్తుంది. మల్లెమడుగు ప్రాజెక్టు, బాలాజీ రిజర్వాయర్ రావాలి. మూలపేట చెరువు, కల్యాణ డ్యామ్‌కు నీళ్లు తీసుకొస్తాం. సోమశిల , స్వర్ణముఖి లింక్ కెనాల్ తీసుకొచ్చి వాటిని బాలాజీ రిజర్వాయర్‌కు కలుపుతాం. వీటిమధ్యలో వేణుగోపాల సాగర్ వస్తుంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి నేను పుట్టిన చిత్తూరుజిల్లా రుణం తీర్చుకుంటా.

### పేద పిల్లలకు కుటుంబ పెద్దగా ఉంటా

రాష్ట్రంలో 15 లక్షల నుంచి 20 లక్షల పేదకుటుంబాలను పైకి తీసుకురావాలన్న సంకల్పంతో ముందుకెళుతున్నాం. 2029 నాటికికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ ఆవిష్కృతం కావాలన్నది నా ఆశయం. ఈ పీ4 కార్యక్రమం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఆ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పీ4 కార్యక్రమం సాకారమవుతుంది. బంగారం లాంటి పిల్లలకు చేయూతనిస్తే వారిలో విశ్వాసం పెరిగి మరో 10 మందికి సాయం చేసే శక్తి వస్తుంది. పిల్లలకు అవకాశం కల్పించే బాధ్యత నాది, పైకొచ్చే బాధ్యత వారిది. ఇంతకంటే సంతోషం మరొకటి ఉండదు. నిన్ననే 40 మంది పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యాను. వారు వేల కుటుంబాలను దత్తత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు అని సీఎం చంద్రబాబు అన్నారు.

## 42 దేశాలు తిరిగొచ్చారు కానీ, మణిపూర్ కు వెళ్లలేదు

గిరిజన సమస్యలు, రాజకీయ అస్థిరతలు కొనసాగుతున్నాయని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దీనిపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆయన ఆరోపించారు. దేశ ప్రధానమంత్రిగా మోదీ సొంత దేశంలోని సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, విదేశీ పర్యటనలపై దృష్టి సారించడం సరికాదని ఖర్గే వ్యాఖ్యానించారు. మణిపూర్ సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందని, రాష్ట్ర ప్రజల ఆవేదనను అర్థం చేసుకోవడానికి మోదీ స్వయంగా రాష్ట్రాన్ని సందర్శించి, స్థానిక నాయకులతో చర్చించాలని ఆయన సూచించారు. మణిపూర్‌లో శాంతి, స్థిరత్వం తీసుకురావడానికి తక్షణ చర్యలు అవసరమని ఖర్గే పేర్కొన్నారు. అంతేకాకుండా, రాజ్యాంగాన్ని మార్చే ఏ ప్రయత్నమైనా దేశ ప్రజల హక్కులను హరించే చర్యగా పరిగణించబడుతుందని ఖర్గే హెచ్చరించారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, దానిని బలహీనపరిచే ఏ చర్యనైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని ఖర్గే డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడుతూ, దేశ ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

## హైడ్రా విజయాలతో పాటు సవాళ్లను కూడా ఎదుర్కొంది

అంటే ఏమిటో ప్రజలకు హైడ్రా ద్వారా అవగాహన వచ్చిందని తెలిపారు. అదే సమయంలో చెరువులు, నాలాల వద్ద ఆక్రమణలు కూడా తగ్గినట్లు వెల్లడించారు. ఏడాది కాలంలో దాదాపు 500 ఎకరాల వరకు కాపాడామని అన్నారు. ఈ భూమి విలువ సుమారు రూ.30 వేల కోట్లు ఉంటుందని రంగనాథ్ వెల్లడించారు. హైడ్రా కారణంగా కబ్జాలు తగ్గాయని అన్నారు. దాదాపు 20 చెరువుల్లో ఆక్రమణలను తొలగించినట్లు ఆయన వెల్లడించారు. భారీ వర్షం కురిసినప్పటికీ ఈ నీరు బతుకమ్మకుంట చెరువులో చేరడం ద్వారా వరదను తగ్గించినట్లు చెప్పారు. దాని వల్ల భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని అన్నారు. మరికొన్ని చెరువుల్లో కూడా ఆక్రమణలు తొలగిస్తామని తెలిపారు. హైడ్రా వచ్చిన తర్వాత నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని వెల్లడించారు. ఆక్రమణల విషయంలో హైడ్రా చాలా సీరియస్‌గా ఉందని అన్నారు. మూసీతో హైడ్రాకు సంబంధం లేకపోయినప్పటికీ తమకు ఆపాదించారని అన్నారు. హైడ్రా పెద్దల జోలికి వెళ్లదు, పేదలను లక్ష్యంగా చేసుకుంటుందని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

గడిచిన పదేళ్లలో దేశాభివృద్ధి 60 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించినట్లు అమిత్ షా వెల్లడించారు. వాజ్ పేయి హయాంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, మోదీ పాలనలో నాలుగో స్థానానికి చేరుకుందని, త్వరలోనే మూడో స్థానానికి ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టేందుకు మోదీ సంకల్పించారని ఆయన పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఆర్థిక ర్యాంకింగ్స్‌లో అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే భారత్ కంటే ముందున్నాయని ఆయన గుర్తు చేశారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని అధిగమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దీని కోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వాణిజ్య నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ కంపెనీలను ఆహ్వానించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

## రూ. 263 కోట్లు పలికిన డైనోసార్ శిలాజం

గత ఏడాది జూలైలో జరిగిన వేలంలో అపెక్స్ అనే డైనోసార్ శిలాజం 44.6 మిలియన్ డాలర్లకు అమ్ముడుపోయింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ. 380 కోట్లు. భద్రతా కారణాల దృష్ట్యా ఈ డైనోసార్ శిలాజాన్ని ఎవరు కొనుగోలు చేశారో వేలం నిర్వాహకులు వెల్లడించలేదు. ఇది సుమారు 150 మిలియన్ సంవత్సరాల క్రితం నాటిదని వారు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఘన విజయం సాధిస్తాం

మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని అన్నారు. అంతకుముందు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీ గౌడ్, సంజయ్ గౌడ్ పార్టీలో చేరగా, వారికి మహేశ్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## తెలంగాణ స్కూళ్లలో ఇకపై నో బ్యాక్ బెంచ్

తొలగిపోతాయని, వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సినిమాలో వివరించారు. ఇప్పుడు ఆ మూవీ స్ఫూర్తితో హైదరాబాద్ జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యూ ఆకారం సీటింగ్ అమలు చేయాలని తాజాగా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ప్రభుత్వ, రెసిడెన్షియల్, ఆశ్రమ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి వరకు అన్ని క్లాసుల్లో ఈ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. ఇది సక్సెస్ అయితే త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేయనున్నారు.స్థానార్థి శ్రీకుట్టన్ సినిమా ప్రేరణతో కేరళలోని వివిధ పాఠశాలలు మొదట ఈ పద్ధతిని ప్రవేశపెట్టాయి. విద్యార్థులను తరగతి గదిలో 'యూ' ఆకారంలో కూర్చొబెట్టి పాఠాలను చెప్పడం ప్రారంభించారు. ఆ తరువాత ఈ వ్యవస్థను తమిళనాడు, పంజాబ్ లోని కొన్ని పాఠశాలల్లో ప్రవేశపెట్టారు. ఇటీవల ఈ విధానం బెంగాల్ లోనూ ప్రవేశపెట్టారు. దీంతో హైదరాబాద్ జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో యూ ఆకారం సీటింగ్ అమలు చేయాలని తాజాగా కలెక్టర్ దాసరి హరిచందన ఆదేశాలు ఇచ్చారు. హైదరాబాద్ లో విజయవంతం అయితే వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేయాలని ప్రణాళికలు రచిస్తున్నారు.

# ఎక్స్-59 పేరిట వినూత్న విమానం

దీని పేరు ఎక్స్-59. ఈ సూపర్‌సోనిక్ జెట్, శబ్ద వేగాన్ని మించి ప్రయాణించే సామర్థ్యం కలిగిన ఒక వినూత్న విమానం. ప్రస్తుతం కాలిఫోర్నియాలోని లాక్‌హీడ్ మార్టిన్ స్కంక్ వర్క్స్ ఫెసిలిటీ పెయింట్ బార్న్ లో తుదిమెరుగులు దిద్దుతున్నారు. సాధారణ సూపర్‌సోనిక్ విమానాలు ఉత్పత్తి చేసే బిగ్గరగా ఉండే సోనిక్ బూమ్‌ను 'సోనిక్ థంప్'గా తగ్గించేలా ఇందులో వినూత్న సాంకేతిక పరిజ్ఞాన వినియోగిస్తున్నారు. ఇది సూపర్ సోనిక్ వేగంతో కమర్షియల్ ప్రయాణాన్ని మరింత సాధ్యం చేస్తుంది. నాసా బ్లాగ్ పోస్ట్ ప్రకారం, ఈ ఎక్స్-59 విమానం గంటకు 1,535 నుండి 3,045 మైళ్ల వేగంతో (మాక్ 2 నుంచి మాక్ 4) ప్రయాణించగలదని అంచనా. ప్రస్తుత వాణిజ్య విమానాలు గంటకు సుమారు 600 మైళ్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఈ కొత్త విమానం న్యూయార్క్ నుంచి లండన్ వంటి అంతర్జాతీయ మార్గాలలో ప్రయాణ సమయాన్ని సగానికి తగ్గించగల సామర్థ్యం కలిగి ఉంది. సాధారణంగా న్యూయార్క్ నుంచి లండన్ కు 7 గంటలు పడితే, ఈ విమానం మూడున్నర గంటల్లోనే ఈ ప్రయాణాన్ని పూర్తి చేయగలదు. "ఈ దశకు చేరుకోవడం మా బృందానికి ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ఎక్స్-59 పెయింట్ బార్న్ నుండి బయటకు వచ్చినప్పుడు, దాని కొత్త రూపంతో మా దృష్టి సాకారమవుతుందని నేను ఆశిస్తున్నాను" అని నాసా లో-బూమ్ ఫ్లైట్ డెమాన్‌స్ట్రేటర్ ప్రాజెక్ట్ మేనేజర్ కాథీ బామ్ అన్నారు. ఈ విమానం రాబోయే సంవత్సరంలో మరిన్ని పరీక్షలను ఎదుర్కొననుంది, ఈ విమానం యొక్క ప్రత్యేక డిజైన్, దాని పొడవైన, సన్నని ముక్కు మరియు రెక్కలు, షాక్‌వేవ్‌లను విడదీసి, సోనిక్ బూమ్‌ను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సాంకేతికత వాణిజ్య విమాన ప్రయాణంలో విప్లవాత్మక మార్పులను తీసుకురాగలదని, అంతర్జాతీయ నియమాలను సవరించడానికి దోహదపడగలదని నాసా ఆశిస్తోంది.

# 2026లో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ప్రారంభం

పనులను కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర టూరిజం, పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి శనివారం పరిశీలించారు. హైదరాబాద్ నుంచి రైల్లో వచ్చిన కాజీపేటకు చేరుకున్న మంత్రులు రైల్వే కోచ్ ఫ్యాక్టరీని సందర్శించారు. ఫ్యాక్టరీ పనులు జరుగుతున్న తీరుపై మంత్రులు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన గ్యారంటీ కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అని కేంద్ర మంత్రులు పేర్కొన్నారు.

### కొత్త టెక్నాలజీతో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కాజీపేటలో రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణం జరుగుతోంది. రైల్వే కోచ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫ్యాక్టరీ దాదాపు 40 సంవత్సరాల ప్రజల కల. ఆ కలను సాకారం చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుంది.

500 కోట్లతో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఈ పరిశ్రమ ఏర్పాటు జరుగుతోందని, 2026 నాటికి ఈ యూనిట్‌లో మానుఫ్యాక్చరింగ్ ప్రారంభమవుతుంది. కాజీపేట రైల్వే తయారీ యూనిట్ ఒక మెగా ఫ్యాక్టరీగా రూపుదిద్దుకొని, ఇక్కడ రైల్వే కోచ్‌లు, ఇంజిన్లతో పాటు మెట్రో రైళ్ల తయారీ, డిజైన్ పనులు కూడా జరుగుతాయి. పలు రకాల రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ కార్యకలాపాలు ఇక్కడ నిర్వహించనున్నాం. ఈ ప్రాజెక్టు పురోగతిపై చాలా సంతోషంగా ఉందని' పేర్కొన్నారు.

### వరంగల్ జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'కాజీపేట రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులను పర్యవేక్షించేందుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. వరంగల్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు. 40 ఏళ్లుగా వరంగల్ జిల్లాలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనేది ఇక్కడి ప్రజల డిమాండ్, ఆకాంక్ష. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు హయాంలో కోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నాలు జరిగాయి.

### మూడు వేల మందికి ఉపాధి

నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత, కాజీపేటలో రైల్వే ఇంజన్లు, కోచ్‌లు, వ్యాగన్లు తయారీకి పరిశ్రమ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుని, మంజూరు చేశారు. ఈ యూనిట్ ద్వారా సుమారు 3 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు, అలాగే పరోక్షంగా వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది. తెలంగాణలో మొత్తం 40 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతోంది. వరంగల్ రైల్వే స్టేషన్ అభివృద్ధి కూడా అందులో భాగమే.

వరంగల్‌లో రింగ్ రోడ్‌లో 50 శాతం పనులను కేంద్ర ప్రభుత్వం పూర్తిచేసిందనీ, టెక్స్‌టైల్ ఇండస్ట్రీని మంజూరు చేసింది కేంద్రప్రభుత్వం. వెయ్యి స్తంభాల గుడిలో మంటపాన్ని పునరుద్ధరించాం. ముఖ్యంగా వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ అవసరం ఎంతో ఉందని నేను గత బీఆర్ఎస్ పాలన సమయంలో అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కు అనేకసార్లు లిఖితపూర్వకంగా విన్నవించాను. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని సేకరించి సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీకి అప్పగిస్తే, వరంగల్ ప్రజలకు విమాన రాకపోకల సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ప్రధాని మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారు.. బిజెపి ఏం తెచ్చిందని కొందరు ప్రశ్నిస్తున్నారు. అలాంటి వారు కళ్లు, చెవులుంటే మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను స్వయంగా చూసి తెలుసుకోవాలని' కిషన్ రెడ్డి అన్నారు.

## తెలంగాణలో కులగణన సర్వే చారిత్రాత్మకం

డా. సుఖదేవ్ తొరాట్, ప్రొఫెసర్ భాంగ్య భూక్యా, ప్రొఫెసర్లు పురుషోత్తం రెడ్డి, జీన్ డ్రెజ్, థామస్ పికెట్టి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ కులగణన సర్వే సైంటిఫిక్, అథెంటిక్, రిలయబుల్ అని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సర్వే చారిత్రాత్మకమని, ఇది దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ పేర్కొంది. నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలతో పాటు వారి సూచనలను కేబినెట్ భేటీలో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను కొన్ని నెలల కిందట నిర్వహించింది.మొదటి విడతలో భాగంగా 2024 నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు దాదాపు 50 రోజుల పాటు తెలంగాణలో సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభా సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా చేసింది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో ప్రభుత్వం శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో96.9 శాతం కుటుంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ సైతం చేశారు.

### తెలంగాణలో సామాజిక వర్గాల వారిగా లెక్కలు

మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటుంబాలు సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28వ తేదీ వరకు రెండో విడతలో అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, ఎంపీడీవో ఆఫీసులు, జీహెచ్ఎంసీ, వెబ్‌సైట్ ద్వారా వారి వివరాలను ఎంట్రీ చేయించింది. ఈ సర్వే ఫలితాల ప్రకారం తెలంగాణలో 1,15,71,457 గృహాలు ఉన్నాయి. 1,12,36,849 (97.10 శాతం) కుటుంబాల నుంచి 3,55,50,759 మంది ఈ సర్వేలో పాల్గొని తమ వివరాలు నమోదు చేసుకున్నారు. రాష్ట్రంలో ఎస్సీలు 61,91,294 మంది (17.42 శాతం), ఎస్టీలు 37,08,408 మంది (10.43 శాతం), బీసీలు 2,00,37,668 మంది (56.36 శాతం), ఇతర కులాలకు చెందిన వారు 56,13,389 మంది అంటే 15.89 శాతం మంది ఉన్నారు. కొంతకాలం కిందట ప్రభుత్వం కుల గణన సర్వే చేసింది. సర్వే వివరాల నివేదికను తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగారాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్రెడ్డి గారి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వాతంత్ర్య నిపుణుల వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు చేసింది. కుల గణన సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ కుల గణన సర్వే డేటాను సేకరించిన పద్ధతి సరిగ్గా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత, వెనుకబడిన బలహీనవర్గాల వర్గాలకు మేలు చేయడానికి కుల గణన నివేదిక సహాయపడుతుందని నిపుణుల కమిటీ సూచించింది.

## లిక్కర్ స్కామ్‌లో మిథున్ రెడ్డి అరెస్టు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాంలో ఏ4గా ఉన్న నిందితుడు , వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. నోటీసులు జారీ చేయడంతో ఉదయం ఆయన సిట్ ఆఫీసులో విచారణకు హాజరయ్యారు. గతంలో ఓ సారి విచారణకు హాజరైనా తర్వాత ముందస్తు బెయిల్ కోసం న్యాయపోరాటం చేస్తూ విచారణకు హాజరు కాలేదు. సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తప్పనిసరిగా సిట్ ఎదుట హాజరయ్యారు. సిట్ పలు అంశాలపై ఆయనను ప్రశ్నించారు. రాత్రి ఎనిమిదిగంటల సమయంలో అరెస్టు చేస్తున్నట్లుగా ఆయనకు నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు. ఆయనను ఆదివారం ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచే అవకాశాలు ఉన్నాయి.

ఏపీ లిక్కర్ స్కాంలో లంచాలు వసూలు చేసి, బిగ్ బాస్ కు ప్రతి వారం లెక్కలు చెప్పినందుకు నెలకు రూ. ఐదు కోట్ల వరకూ మిథున్ రెడ్డికి అందాయని సిట్ ఆరోపిస్తోంది. ఈ నగదు అంతా మిథున్ రెడ్డి కుటుంబానికి చెందిన పీఎల్ఆర్ కంపెనీల్లోకి వివిధ రూపాల్లోకి వచ్చి చేరింది. ఈ ఆధారాలన్నింటినీ ముందు పెట్టి సిట్ అధికారులు ప్రశ్నించినట్లుగా చెబుతున్నారు. అయితే దేనికీ ఆయన సరైన సమాధానాలు ఇవ్వలేదని విచారణకు సహకరించకపోవడంతో అరెస్టు చేస్తున్నట్లుగా నోటీసులు ఇచ్చి అరెస్టు చేసినట్లుగా తెలుస్తోంది. అరెస్టు చేస్తున్నట్లుగా ఆయన కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు.మిథున్ రెడ్డి 2019-2024 మధ్య వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం విధానాన్ని రూపొందించడంలో ,అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాడని సిట్ చెబుతోంది. ఈ విధానం లంచాల ఆధారంగా లిక్కర్ బ్రాండ్ ఆర్డర్‌లను నిర్దేశించడానికి రూపొందించారని మిథున్ రెడ్డి లంచాల వ్యవస్థను సమన్వయం చేశారని సిట్ అధికారులు గుర్తించారు. మిథున్ రెడ్డి హైదరాబాద్, విజయవాడలో మాజీ వైఎస్సార్సీపీ నాయకుడు విజయసాయి రెడ్డి, రాజ్ కసిరెడ్డి వంటి వ్యక్తులతో సమావేశాలు నిర్వహించినట్లు సిట్ ఆధారాలు సేకరించింది.

ఈ సమావేశాలలో మద్యం విధానం , లంచాల సేకరణకు సంబంధించిన చర్చలు జరిగాయని తెలిపింది. డిస్టిలరీల నుండి మిథున్ రెడ్డి కుటుంబ సభ్యులు, సన్నిహితులకు సంబంధం ఉన్న కంపెనీలకు నిధులు బదిలీ అయినట్లుగా సిట్ ఆధారాలు సేకరించినట్లుగా తెలుస్తోంది. గతంలో ఏప్రిల్ 20, 2025న కూడా ఎనిమిది గంటలపాటు ప్రశ్నించింది. కానీ చాలా ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వలేదని సిట్ తెలిపింది. మిథున్ రెడ్డి ఈ కేసును రాజకీయ కక్షసాధింపు చర్యగా ఆరోపిస్తున్నారు. మద్యం విధానంతో సంబంధం లేదని, ఆధారాలు లేవని అంటున్నారు. తాను సిట్ విచారణకు సహకరిస్తున్నానని, తన ఫోన్‌లను అధికారులకు అందజేయడానికి సిద్ధంగా ఉన్నానని కూడా ప్రకటించారు. అరెస్టు చేసిన 24 గంటల్లోగా న్యాయమూర్తి ముందుప్రవేశ పెట్టాల్సి ఉంది. అందుకే మిథున్ రెడ్డిని ఆదివారం ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ముందుప్రవేశ పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ కేసులో ప్రాథమిక చార్జిషీట్ దాఖలు చేశారు. అందులో మిథున్ రెడ్డి ప్రస్తావన లేదని తెలుస్తోంది.

# తెలంగాణ హైకోర్టు సీజేగా అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణస్వీకారం

హైకోర్టు చీఫ్ జస్టిస్ గా అపరేష్ కుమార్ సింగ్ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తదితరులు హాజరయ్యారు. అంతకుముందు తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్ పాల్ కలకత్తా హైకోర్టుకు బదిలీ అయిన విషయం తెలిసిందే. ఇక ఇటీవల సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు మేరకు జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ను త్రిపుర హైకోర్టు నుంచి తెలంగాణ హైకోర్టుకు బదిలీ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అంతకుముందు ఝూర?ండ్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా, శాశ్వత న్యాయమూర్తిగా పనిచేశారు. 2022లో ఝూర?ండ్ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా కూడా పనిచేశారు. జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ది న్యాయవాద కుటుంబమే కావడం విశేషం. ఆయన తల్లి వైపు తాతగారు దివంగత బిపి సిన్హా భారతదేశ ఆరవ ప్రధాన న్యాయమూర్తిగా సేవలు అందించారు.

# ఎవరికీ షేక్ హ్యాండ్స్ ఇవ్వొద్దు

వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఆహారం, నీటి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య శాఖ పేర్కొంది. రాష్ట్రంలో రానున్న ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ఇప్పటికే వాతావరణ శాఖ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. దోమల వ్యాప్తి నివారణకు ఇంట్లోని తలుపులు, కిటికీలను దోమ తెరలతో కప్పి వేయాలని సూచించింది.

దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఆహారం, నీటి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య శాఖ పేర్కొంది. కాచి చల్లార్చిన నీటినే తాగాలని పేర్కొంది.పరిశుభ్రమైన ఆహారం తీసుకోవాలని సూచించింది. జలుబు, దగ్గు, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలని ఆరోగ్యశాఖ సూచించింది. ముఖ్యంగా దోమల వ్యాప్తి నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంది. దోమల కారణంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సంక్రమిస్తాయని వైద్య శాఖ పేర్కొంది. ఇంటి పరిసరాల్లోని సెప్టిక్ ట్యాంకులు, ఇతర నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో దోమలు సంతానోత్పత్తి చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించింది. వర్షాకాలంలో సాధారణంగా ప్రజలు జలుబు, జ్వరం, దగ్గు వంటి లక్షణాలు ఇబ్బందులు పడుతుంటారని ఒక్కోసారి ఇవి తీవ్రమైన అంటువ్యాధుల లక్షణాలు కూడా మారొచ్చని అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. అలాగే వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంది. బయటి వ్యక్తులతో కరచాలనం (హ్యాండ్ షేక్) వీలైనంతగా తగ్గించాలని శానిటైజర్ తో చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యారోగ్య శాఖ సూచనలు చేసింది.

# యాదగిరిగుట్ట దేవాలయంలో మరిన్ని సేవలు



**యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్)** యాదగిరిగుట్ట దేవస్థానం వారిచే ఆధ్యాత్మిక మాసపత్రిక ప్రచురించుటకు, నూతనంగా టీవీ ఛానల్ కూడా ఏర్పాటు చేయుటకు డిపిఆర్ ఇవ్వవలసిందిగా సంబంధికులకు డిపిఆర్ సిద్ధపరిచి ప్రభుత్వం నుండి అనుమతులు పొంది ఛానల్ ప్రసారం ప్రారంభించుటకు నిర్ణయించడమైనది. భక్తులకు సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవాణి ట్రస్టు తరహాలో ఈ దేవస్థానం నందు శ్రీ గరుడ ట్రస్టు ద్వారా ఒక్కరికి రూ–5000/– లు చొప్పున ఏర్పాటు, అభిషేక లడ్డు ప్రసాదం 1కిలో పులిహోర ప్రసాదం ఇచ్చుటకు గాను ప్రతిపాదించిన్నారు. ఇట్టి ప్రతిపాదన ప్రభుత్వం నుండి తుది ఉత్తర్వులు వచ్చు తదుపరి ఇట్టి సేవ ప్రవేశపెట్టుటకు తెలియజేసి ఉన్నారు. కొండ కింద సెంట్రల్ పార్కింగ్ పరిసర ప్రదేశం నందు నూతనముగా వాహన పూజలు, వాషింగ్ సెంటర్ ఏర్పాటు చేయుటకు చర్యలు గైకొన వలసిందిగా తెలిపారు. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ రుసుము రూ –800/– నుండి రూ –1000/– వృద్ధిచేసి అట్టి టికెట్ పై శ్రీ స్వామివారి ప్రతిమ, శాల్లా, కనుము ఇచ్చుటకు నిర్ణయించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ భద్రత ప్రతిష్ట మెరుగు పరుచుటకు గాను అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ సిబ్బంది వారిని అదనంగా సుమారుగా 50 మందిని పెంచుటకు నిర్ణయించ డమైనది. ప్రతి సంవత్సరం విద్యుత్ బిల్లు సుమారుగా రూ– 3 కోట్లు నుండి రూ – 4 కోట్ల వరకు ఖర్చు అగుచున్నందున ఎటువంటి పవర్ అంతరాయం కలగకుండా గ్రీన్ ఎనర్జీ కాన్సెప్ట్ ప్రవేశపెట్టుటకు, 4 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు నిర్ణయించినారు. ఈ దేవస్థాన ఇన్నర్ సర్కిల్, ప్రధాన కూడళ్ళకు గరుడ, ఆంజనేయ, ప్రహ్లాద, యాదఋషి, రామానుజ పేర్లతో సర్కిల్స్ ఏర్పాటు చేయుటకు నిర్ణయించడమైనది. ఇట్టి పనులు దేవస్థానం ద్వారా లేదా దాతల ద్వారా చేపట్టుటకు నిర్ణయించడమైనదని ఈవో తెలిపారు.

# యాక్టింగ్ సీఎం... అసలు ఎప్పుడు

## – ట్రెండింగ్‌లో పవన్

**విజయవాడ :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి త్వరలో తన క్యాబినేట్ సహచరులతో కలిసి సింగపూర్ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పాలన పగ్గాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అప్పగించబోతున్నట్టు వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో ఓ వర్గం వాళ్లు దీన్ని తెగ ప్రచారం నిర్వహించారు. దీనిపై కూటమి ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీలో పొత్తులో ఉన్న తెలుగు దేశం, జనసేన మధ్య చీలిక తీసుకురావడానికి వైసీసీకి చెందిన కొంత మంది నేతలు వీటిని వ్యూహాత్మకంగా ప్రచారం చేసారని చెబుతున్నారు. ఇద్దరి మధ్య చిచ్చు రాజేసి అందులో చలిమంటలు కాచుకునే వ్యూహంతోనే ఈ ప్రచారానికి వైసీపీ తెర లేపిందని చెబుతున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పలు దేశాలతో ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంగా వివిధ దేశాల్లో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఎపుడు తన బాధ్యతలను వేరే వాళ్లకు అప్పగించిన దాఖలాలు లేవు. ఇలా వేరే వాళ్లు ఇంఛార్జ్ ప్రైమ్ మినిస్టర్, ఇంఛార్జ్ ముఖ్యమంత్రులనేవి రాజ్యాంగంలో లేవు.ఒకవేళ ప్రధాని గానీ, ముఖ్యమంత్రి కానీ.. తమకు వీలు లేనపుడు తమకు సంబంధించిన ఫైల్స్ క్లియర్ చేయమని తమ క్యాబినేట్ సహచరుల్లో ఎవరికైనా ఒకరికి బాధ్యతలు అప్పగించవచ్చు. కేవలం గవర్నర్ ను తెలిగిస్తే.. మాత్రమే వేరే వాళ్లకు ఇంఛార్జ్ గవర్నర్ పదవులను అప్పగించడం అనేది రాజ్యాంగంలో ఉంది. ఇక చంద్రబాబు నాయుడు, వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి గానీ.. మాజీ సీఎం కేసీఆర్ కానీ విదేశీ పర్యటనలకు వెళ్లినపుడు ఎక్కడా ఇంచార్జ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు అప్పగించిన దాఖలాలు లేవు. అక్కడి నుంచే ఆన్ లైన్ లోనే సమీక్షలు నిర్వహించేవారని గుర్తు చేస్తున్నారు. అయితే ఉప ముఖ్యమంత్రులను గౌరవించడంలో చంద్రబాబే తర్వాతే ఎవరైనా అని టీడీపీ, జనసేన శ్రేణులు చెబుతున్నాయి. గతంలో కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాల్లో చాలా మంత్రి డిప్యూటీ సీఎంలుగా పనిచేసినా.. వారి ఫోటోలను ఎక్కడా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించని దాఖలాలు లేవు. కానీ చంద్రబాబు నాయుడు మాత్రం తన ఫోటోతో పాటు డిప్యూటీ సీఎం ఫోటోలను ఉంచారనే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అయితే వైసీపీ నేతల మాత్రం చంద్రబాబు నాయుడు ఏ దిక్కు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పవన్ ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో ఉంచుతున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. అయితే రాజ్యాంగం ప్రకారం సీఎం అందుబాటులో లేనపుడు తన క్యాబినేట్ లో ఓ మంత్రికి ఇంఛార్జ్ బాధ్యతలు అప్పగించవచ్చు. ఇది పూర్తిగా సీఎం విచక్షణ అధికారంపై ఆధారపడి ఉంటుంది. ఒకవేళ పవన్ కళ్యాణ్ కు బాధ్యతలు అప్పగించాలనుకుంటే చంద్రబాబు ఇంఛార్జ్ సీఎంగా ఆయన్ని నియమించవచ్చు. రాజ్యాంగంలో ఉప ముఖ్యమంత్రి పదవి లేదు. క్యాబినేట్ పదవిలో భాగంగా ఏర్పడిన పదవి మాత్రమే. అయితే ముఖ్యమంత్రి ఇతర దేశాలకు వెళ్లినపుడు కానీ.. ఆయన ఆరోగ్యం బాగాలేపుడు తన క్యాబినేట్ సహచరులుకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయి.

**మరెప్పుడు** పవన్ ఏపీ సీఎం' ఇప్పుడిదే ట్రెండింగ్.. ఏ వెబ్ సైట్ చూసినా.. ఏ సోషల్ మీడియా ఓపెన్ చేసినా పవన్ సీఎం అంటూ హోరెత్తిస్తున్నారు. సోషల్ మీడియా, యూట్యూబ్ ఛానెల్‌లు, కొన్ని మీడియా వెబ్‌సైట్లు “డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తాత్కాలికంగా ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరిస్తున్నారు” అనే ప్రచారాన్ని చేస్తున్నాయి. జనసేన అభిమానులు ఈ వార్తను ఆనందంగా పంచుకుంటూ, “మన కలలు నెరవేరాయి” అంటూ పోస్టులు చేస్తున్నారు. అయితే, ఈ వార్తకు ఉన్న ఆధారాలు ఏమిటి? వాస్తవం ఏమిటి? అసలు ఇది సాధ్యమేనా? అన్నది ప్రశ్న.డిప్యూటీ సీఎం హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్ తాత్కాలికంగా సీఎంగా బాధ్యతలు తీసుకోనున్నారంటూ పలు సోషల్ మీడియా ఖాతాలు ప్రచారం ప్రారంభించాయి. కొన్ని యూట్యూబ్ ఛానెల్‌లు దీనిని “బ్రేకింగ్ న్యూస్”గా ప్రసారం చేశాయి. దీని మీదే ఆధారపడి జనసేన అభిమానులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారు.ఇది చంద్రబాబు వ్యూహమేనా? లేక ఎవరో మంట పెట్టే ప్రయత్నమా? అన్నది అందరికీ డౌట్ కొడుతోంది. ఈ ప్రచారం గమనిస్తే, ఇది ఒక రాజకీయ మాయాజాలంగా కనిపిస్తోంది. చంద్రబాబు విదేశీ పర్యటనకు వెళ్తున్న నేపథ్యంలో ఆ సమయంలో పవన్‌ను తాత్కాలికంగా సీఎం చేస్తారన్న ఊహాగానాలు వ్యాప్తి చెందడం, టీడీపీ–జనసేన మధ్య అపోహలు కలిగించాలన్న కుట్రగా అనిపిస్తోంది. చంద్రబాబు రాజకీయంగా ఎంత అప్రమత్తుడో అందరికీ తెలిసిందే. గతంలో ఎన్టీఆర్ విదేశీ పర్యటనకు వెళ్లినప్పుడు నాదెండ్ల భాస్కర్ రావు ఏకంగా సీఎం అయ్యి ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచాడు. దానికి చంద్రబాబే నాడు ప్రధాన సాక్షి కావడంతో బాబు ఇలాంటి ప్రయోగాలు అస్సలు చేయడు. చేయలేడు. నాలుగు రోజుల విదేశీ పర్యటన కోసం సీఎం బాధ్యతలు ఎవరికీ అప్పగించరు. మరీ ముఖ్యంగా డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్‌కు అప్పగించడం అసంభవం అనే చెప్పాలి.రాజ్యాంగం ప్రకారం “డిప్యూటీ సీఎం” అనే పదవి కేవలం లాంఛనప్రాయమైనది. దీనికి ప్రత్యేక అధికారాలు ఉండవు. అది ఒక గౌరవ హోదా మాత్రమే. పాలనా వ్యవహారాల్లో డిప్యూటీ సీఎంకు ఏ ప్రత్యేక అధికారం ఉండదు. మంత్రివర్గంలోని ఒక సాధారణ సభ్యుడిగానే ఆయన్ను పరిగణిస్తారు. ఒక సీఎం విదేశీ పర్యటనలలో ఉన్నప్పుడు సాధారణంగా ఏ బాధ్యతను కూడా తాత్కాలికంగా ఇతరులకు అప్పగించరు. ఎందుకంటే బాబు ఎవరినీ నమ్మడు.. అత్యవసర ఫైళ్లను, ముఖ్య నిర్ణయాలను విదేశాల నుంచే పరిశీలించగల సామర్థ్యం చంద్రబాబుకు ఉంది. అంతేకాదు, గతంలో ఎన్నిసార్లు విదేశీ పర్యటనలలో పాల్గొన్నా ఎప్పుడూ ఇన్‌చార్జి సీఎంగా ఎవరినీ నియమించలేదు.ప్రస్తుతం మంత్రివర్గంలో టీడీపీ తరపున కీలకమైన బాధ్యతలు నారా లోకేష్ చూసుకుంటున్నారు. అయితే ఆయనకు కూడా ఇన్‌చార్జ్ సీఎంగా అవకాశం ఇవ్వలేదు. అలాంటప్పుడు పవన్ కళ్యాణ్‌కు ఇస్తారా? అదీ ప్రత్యేక ప్రయోజనం లేకుండా? దీన్ని బట్టి బాబు నమ్మడు.. పవన్ సీఎం కాలేడు అన్నది నిజం..ఈ ప్రచారం వెనుక అసలైన ఉద్దేశ్యం, టీడీపీ–జనసేన మధ్య సున్నిత బంధాన్ని బలహీనపర్చడమే అనిపిస్తుంది. పవన్ కల్యాణ్ అభిమానుల్లో “ఇదిగో మేము కోరుకున్నది నెరవేరింది” అనే భావన కలిగించి, తర్వాత అది నిరాశకు దారితీసేలా, తద్వారా అసహనం పెంచే ప్రయత్నం అయి ఉండవచ్చు.సమాజంలో మారుతున్న ప్రచార పద్ధతుల వలన ఎంతటి అవాస్తవమైన వార్తలైనా హోరెత్తేలా మారాయి. కానీ ప్రజలు, ముఖ్యంగా రాజకీయ విషయాల్లో ఆసక్తి కలిగిన వారు, సంక్షిప్తంగా కాకుండా విశ్లేషణాత్మకంగా ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వార్తపై ఉద్వేగం కన్నా సూక్ష్మ పరిశీలన అవసరం. “వాట్సాప్ విశ్వాసం” కంటే “వాస్తవ విజ్ఞానం” మిన్న.

# విశాఖలో గ్లాస్ బ్రిడ్జి

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకానికి ప్రత్యేక స్థానం ఉంది. అటు శ్రీకాకుళం నుంచి ఇటు అనంతపురం వరకు రోజుల తరబడి చూసి ఎంజాయ్ చేసే పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. వాటిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుటోంది. అలాంటి అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో వైజాగ్‌లో గ్లాస్ వంతెన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ ఆగస్టు 15 నాటికి పర్యాటకులకు కొత్త అనుభూతిని మిగల్చేందుకు సిద్ధమవుతోంది టూరిజం డిపార్టమెంట్. వైజాగ్ అంటే అందమైన బీచ్ మొదట గుర్తుకు వస్తుంది. తర్వాత కైలాసగిరి ఇలా ప్రతి ప్రదేశం మనల్ని మైమరిచిపోయేలా చేస్తాయి. ఇప్పుడు మరో స్పెషల్ అట్రాక్షన్ ఇందులో చేరింది. కైలాసగిరిలో ఏర్పాటు అవుతున్న గాజు వంతెన విశాఖకు మరింత హంగును తీసుకురానుంది. విశాఖపట్నం వెళ్లిన వాళ్లు బీచ్, కైలాసగిరికి వెళ్లిరాకుండా వారి టూర్ కంప్లీట్ కాదు. అందుకే ఆ ఆసక్తిని మరో ఎత్తుకు తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా గ్లాస్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. కైలాసగిరి హిల్‌టాప్ అంటే టైటానిక్ వ్యూపాయింట్ సమీపంలో ఈ గాజు వంతెన నిర్మిస్తున్నారు. దీని పొడవు సుమారు 50 మీటర్లు ఉంటుంది. అంటే 167 అడుగులు అన్నమాట. పూర్తిగా పారదర్శక గాజుతో కూడిన కాంటిలివర్ టెక్నాలజీ ఆధారంగా నిర్మిస్తున్నారు. ఇది పూర్తి అయ్యి అందుబాటులోకి వస్తే దేశంలోనే అతి పెద్ద గాజు వంతెనగా రికార్డు సృష్టించబోతోంది. దీని కోసం ఆరు కోట్లు ఖర్చు చేస్తున్నారు. దీనికి మరిన్ని ద్వెంచ్‌లను జోడించేందుకు మరో రెండు కోట్లు అదనంగా ఖర్చు పెడుతున్నారు.ది పూర్తి అయితే దీనిపై నడిచి విశాఖ అందాలను చూడొచ్చు. పూర్తిగా ట్రాన్స్‌పరెంట్ ఉండేలా ఏర్పాటు చేస్తున్నారు. భద్రతపరంగా కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిపై ఒకసారి 40 మంది వరకు నడవచ్చు. ఈ బ్రిడ్జిపై నడుస్తూ సముద్రతీరం, బీచ్‌లైనింగ్, హర్షవర్ధన గిరి, సిటీని చూడవచ్చు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ గాజు వంతెన ఏర్పాటు చేస్తున్నారు. బిల్డింగ్ కోడ్, టెన్షన్ టెస్ట్, హైటెక్ బోల్టింగ్ వంటివి అమలు చేస్తున్నారు. సాహసోపేతమైన గేమ్స్ ఇష్టపడే వాళ్లకు జిప్‌లైన్, స్కైసైక్లింగ్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. జిప్ లైన్ 150 మీటర్ల పొడవు ఉంటుంది. దీనికి అనుబంధంగానే స్కైసైక్లింగ్ రెడీ అవుతుంది. గత ఏడాది నవంబర్‌లో పనులు మొదలు అయ్యాయి. ఈ వేసవికి అందుబాటులోకి తీసుకురావాలని చూశారు. కానీ అనుకున్నంత వేగంగా పనులు సాగలేదు. ఇప్పుడు ఆగస్టు 15 నాటికి పనులు పూర్తి చేసి నగర ప్రజలకు పర్యాటకులకు అందివ్వాలని చూస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ డ్రోన్ మార్ట్ పోర్టల్

**విజయవాడ :** ఏపీ సర్కార్ సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్ డ్రోన్ మార్ట్ పోర్టల్ ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా వివిధ రకాల డ్రోన్ సేవలను అందిచనుంది. వ్యవసాయం,న్నాు, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ సేవలు ఉపయోగపడనున్నాయి.టెక్నాలజీ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం.. డ్రోన్ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు సంబంధించి ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ను సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.డ్రోన్ మార్ట్ ద్వారా వ్యవసాయం సహా వివిధ రంగాల్లో డ్రోన్ల ద్వారా సేవలు పొందేందుకు పోర్టల్‌ను ఏపీ డ్రోన్ కార్పోరేషన్ రూపొందించింది. ఏపీ డ్రోన్ మార్ట్ పోర్టల్ ద్వారా వ్యవసాయం,న్నాు, విపత్తు నిర్వహణ వంటి అంశాల్లో ఈ పోర్టల్ ద్వారా సేవలు పొందవచ్చు. రైతులు తమ పొలాల్లో మందులు పిచికారీ చేయాలంటే డ్రోన్లు వినియోగిస్తున్నారు. డ్రోన్ల ద్వారా పంటల పర్యవేక్షణ కూడా చేపట్టవచ్చు. ఇలాంటి సేవలను పోర్టల్ ద్వారా సాధారణ రైతులూ వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం ఇప్పుడు అందరికీ కల్పిస్తోంది.డ్రోన్లతో టెక్నాలజీని వినియోగించుకుని సర్వేలు చేపట్టడం, పెద్దఎత్తున పనులు చేపట్టే సందర్భంలో డ్రోన్లతో పర్యవేక్షించడం, సెక్యూర్టీ, మ్యాపింగ్ వంటి సేవలు డ్రోన్ల ద్వారా చేపట్టవచ్చు. ఈ తరహా సేవలను ఇకపై డ్రోన్ మార్ట్ ద్వారా పొందవచ్చు. డ్రోన్ మార్ట్ సేవలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తెచ్చారు.డ్రోన్ సేవలు అవసరమైన వారికి సర్వీస్ ప్రొవైడర్లను డ్రోన్ మార్ట్ పోర్టల్ అందుబాటులోకి తెస్తుంది. ప్రభుత్వ విభాగాలను.. వివిధ సంస్థలను.. సర్వీస్ ప్రొవైడర్లను ఈ పోర్టల్ అనుసంధానం చేస్తుంది. సర్వీస్ ప్రొవైడర్లతో కస్టమర్లు సర్వీస్ ఛార్జీలపై సంప్రదింపులు జరిపే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన సేవలతో పాటు.. ఈ పోర్టల్ భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. డ్రోన్ సేవలు సామాన్యులకు అందుబాటు ధరల్లో ఉండేలా చూస్తే.. మరింత ఆదరణ పెరుగుతుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

# 60 నియోజకవర్గాల్లో జనసేన పార్టీ ప్లాన్

**విజయవాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకూ తనకు కేటాయించిన శాఖపై దృష్టి పెట్టిన పవన్ కల్యాణ్ ఇక పార్టీపై కూడా ఫోకస్ పెట్టాలని నిర్ణయించారు. పార్టీని బలోపేతం చేసే దిశగా పవన్ కల్యాణ్ అడుగులు ఇకపై ఉండనున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసి హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించారు. అయితే వచ్చే ఎన్నికలకు ఇప్పటి నుంచే జనసేన శ్రేణులను సిద్ధం చేసేందుకు జనసేనాని సిద్ధమవుతున్నట్లు సిద్ధమవుతుంది. ఇప్పటివరకూ గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ లపై పూర్తి స్థాయి పట్టు సాధించిన పవన్ కల్యాణ్ ఇక పార్టీని కూడా బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. పవన్ కల్యాణ్ ఎన్నికలకు ముందు నుంచి అగ్రిమెంట్లు చేసుకున్న సినిమాల షూటింగ్ లు కూడా దాదాపుగా పూర్తి కావచ్చాయి. వచ్చే నెలలో సినిమాల నుంచి కూడా పవన్ ఫ్రీ అవుతారు. దీంతో ఆయన ఇక పార్టీపై దృష్టి పెట్టి అత్యధిక నియోజకవర్గాల్లో ఒంటరిగా బలం పెంచుకుందామని డిసైడ్ అయ్యారు. కూటమిలో ఉంటూనే పార్టీని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. వచ్చే ఎన్నికల నాటికి 175 నియోజకవర్గాల నుంచి 225 నియోజకవర్గాలకు పెరుగుతుండటంతో జనసేన పొత్తులో భాగంగా పోటీ చేసే స్థానాల సంఖ్య కూడా పెరుగుతుంది. కనీసం ఈసారి అరవై స్థానాల్లో పోటీ చేయడానికి ఆయన సిద్ధమవుతున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది ఇందుకోసం సెప్టంబరు నెల నుంచి పార్టీ పై ఫోకస్ పెట్టాలని పవన్ కల్యాణ్ డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం గెలిచిన 21 నియోజకవర్గాలతో పాటు మరో అరవై నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేసే దిశగా నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులను నియమించకుండా సర్వే ద్వారా ఎంపిక చేసిన కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ఇన్ ఛార్జులను నియమించి అక్కడ పార్టీని బలోపతేం చేసి, శ్రేణులతో తరచూ సమావేశాలు నిర్వహించాలని పార్టీ శక్తిని మరింత పెంచుకోవాలని చూస్తున్నారు. జనసేన పార్టీని విస్తృతం చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో జగన్ పార్టీని అధికారంలోకి రానివ్వకుండా చేసేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతున్నారు జనసేనాని. అరవై నియోజకవర్గాల్లో ఇప్పటికే పవన్ కల్యాణ్ సర్వే చేయించినట్లు తెలిసింది. అందులో యాభై నియోజకవర్గాల్లో జనసేన బలంగా ఉన్నట్లు తేలింది. ఆ యాభై నియోజకవర్గాల్లో కొంచెం కష్టపడితే ఖచ్చితంగా గెలవవచ్చన్న భావనతో పవన్ కల్యాణ్ ఉన్నారు. అక్కడ సామాజికవర్గంతో పాటు యువత, అభిమానుల సంఖ్య కూడా ఎక్కువగా ఉండటంతో పాటు టీడీపీ, బీజేపీ కలిస్తే తమ గెలుపు ఖాయమని నమ్ముతున్నా?. అందుకే టీడీపీ తరహాలోనే వచ్చే సెప్టంబరు నెల నుంచి ఇంటింటికీ జనసేన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో యాభై నియోజకవర్గాలకు ముందుగానే ఇన్ ఛార్జులను నియమించాలని భావిస్తున్నారు.

# ట్రాఫిక్ కష్టాలకు ఏఐ చెక్

**విశాఖపట్టణం :** విశాఖపట్నంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపుల్ కార్పొరేషన్ సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే ‘సారథి’ వ్యవస్థను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించింది. ముఖ్యమైన కూడళ్లలో దీనిని పరిశీలించనున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ, ఉల్లంఘనలు తగ్గించడంలో సహాయపడుతుందిఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. అదేనండీ కృత్రిమ మేధ. మనిషి మెదడు నుంచి ఉద్భవించిన గొప్ప ఆలోచన.. కత్తికి రెండువైపులా పదును ఉన్నట్లు ఏఐతో కూడా లాభాలతో పాటే నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు చెప్తుంటారు. నష్టాల సంగతి పక్కనబెడితే ఏఐ సాయంతో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) సరికొత్త ఆలోచన చేస్తోంది. విశాఖపట్నంలో ట్రాఫిక్ నియంత్రణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో పనిచేసే (సిస్టమేటిక్ ఆగ్మెంటెడ్ రేడియల్ ట్రాఫిక్ అండ్ హూప్ ఇండక్షన్) సింపుల్‌గా చెప్పాలంటే సారథి అనే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది. పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని ప్రారంభించినట్లు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఓ ప్రకటనలో వెల్లడించింది.ట్రాఫిక్ పోలీసుల సహకారంతో పైలెట్ ప్రాజెక్టుగా ఈ సారథిని జీవీఎంసీ అమలు చేయనుంది. ఐదు ప్రైవేట్ టెక్ కంపెనీల సాయంతో ముఖ్యమైన కూడళ్ల వద్ద సారథి విధానాన్ని పరీక్షించనున్నారు. ఏఐతో పనిచేసే సారథి వ్యవస్థలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్, రెడ్ లైట్ వయెలేషన్ డిటెక్షన్, ఫేసియల్ రికగ్నిషన్ సిస్టమ్ వంటి సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయి. పైలెట్ ప్రాజెక్టు కింద ఒక నెల పాటు విశాఖలో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. ట్రాఫిక్ రాకపోకల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలు తగ్గించడం, టెక్నాలజీ సాయంతో స్మార్ట్ గవర్నెన్స్ అందించడం ఈ సారథి ముఖ్య ఉద్దేశాలని జీవీఎంసీ వెల్లడించింది. నెల రోజుల పరిశీలన తర్వాత.. వివిధ అంశాలపై నివేదిక తయారు చేసి.. ఆ ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారు.మరోవైపు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పారిశుద్ధ్య పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

# మామిడి రైతులకు రూ.260కోట్లు

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మామిడి రైతులకు శుభవార్త అందించారు. తోటాపురి మామిడి మార్కెట్‌లో నెలకొన్న సంక్షోభం కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సీఎం ఆదేశాల మేరకు మామిడి రైతుల సంక్షేమం కోసం రూ. 260 కోట్లను విడుదల చేసింది.ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా 6.5 లక్షల మెట్రిక్ టన్నుల తోటాపురి మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేయనున్నాయి. దీనికి గాను రోజుకు రూ. 4 సబ్సిడీని ప్రభుత్వం అందిస్తుంది. ఈ నిర్ణయం మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో నష్టపోయిన రైతులకు గణనీయమైన ఊరట లభించనుంది. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో వేలాది మంది రైతులు ఈ సబ్సిడీ ద్వారా లబ్ధి పొందనున్నారు.రైతులకు అందే సబ్సిడీ నిధులను ప్రభుత్వం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. రైతులు తమ ఖాతాల వివరాలను తనిఖీ చేసుకోవాలని అధికారులు సూచించారు. మద్దతు ధరతో పాటు ఈ ప్రత్యక్ష నిధుల జమతో రైతుల ఆర్థిక భారం తగ్గుతుందని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేస్తోంది.ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ధరల స్థిరీకరణ పథకం కింద పూర్తి మద్దతు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రైతుల నష్టాలను నివారించేందుకు కేంద్రంతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి.రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, తోటాపురి మామిడి కొనుగోళ్లు ఆగస్టు 2025 వరకు కొనసాగుతాయి. ప్రాసెసింగ్ సంస్థలు కనీసం రూ. 8 నుంచి రూ. 12 వరకు మద్దతు ధరగా చెల్లించాలని ప్రభుత్వం సూచించింది. దీనివల్ల రైతులకు మరింత మెరుగైన ఆదాయం లభించనుంది.ఈ నిర్ణయంతో రైతులకు పెద్ద ఊరటనిచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేసింది. ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ, ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# ఉత్తరాఖండ్‌లో భూకంపం

ఉత్తరాఖండ్ లోని చమేలిలో అర్ధరాత్రి భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్పై భూకంప తీవ్రత 3.3గా నమోదైంది. మయన్మార్లోనూ భూప్రకంపనలు రాగా.. తీవ్రత 3.7గా నమోదైంది. అఫ్ఘనిస్తాన్లోనూ వరుస భూ ప్రకంపనలు సంభవించాయి. వరుసగా మూడు సార్లు భూమి కంపించింది. భూకంప తీవ్రత 4.6 గా నమోదైంది.

# కరోనా కాలంలో బీజేపీ ఆర్థిక క్రమశిక్షణ

**హైదరాబాద్ :** దేశంలో 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇక 2014 నుంచి 2024 వరకు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. రెండు కూటముల పదేళ్ల పాలన సరిపోల్చాల్సిన సమయం ఇదే. ఎవరి పాలన ఎలా ఉందో ప్రజలకు తెలియాల్సిన, తెలుసుకోవాల్సిన అసవరం కూడా ఉంది. కాంగ్రెస్ విధానాలు సామాజిక సంక్షేమం, మైనారిటీ హక్కులు, సమ్మిళిత ఆర్థిక విధానాలు, మైనారిటీలు, పట్టణ మేధావులు, గ్రామీణ ఓటర్లపై ఆధారపడి ఉంది. బీజేపీ విధానాలు హిందుత్వ, మార్కెట్?ఆధారిత ఆర్థిక సంస్కరణలు, జాతీయ భద్రతపై ఉన్నాయి.2004?2014 మధ్య కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం జీడీపీలో 94% వృద్ధిని సాధించగా, 2014?2024 మధ్య బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ పాలనలో జీడీపీ 77% పెరిగింది. జీడీపీ లెక్కింపు విధానంలో మార్పులు బీజేపీ హయాంలో సంభవించినప్పటికీ, కాంగ్రెస్ కాలంలో ఆర్థిక వృద్ధి గణనీయంగా ఎక్కువగా ఉంది. తలసరి ఆదాయంలో కాంగ్రెస్ పాలనలో 69% వృద్ధి నమోదైంది, అయితే బీజేపీ హయాంలో ఇది 60% మాత్రమే. ప్రపంచంలో 195 దేశాల్లో భారత్ తలసరి జీడీపీ ప్రకారం 136వ స్థానంలో ఉండటం దేశంలో ఆర్థిక అసమానతలను సూచిస్తుంది.స్టాక్ మార్కెట్ సూచిక అయిన సెన్సెక్స్ 2004?2014 మధ్య 300% పెరిగింది, బీజేపీ పాలనలో (2014?2024) 229% వృద్ధి నమోదైంది. కాంగ్రెస్ కాలంలో స్టాక్ మార్కెట్ బలమైన పనితీరును కనబరిచింది.కాంగ్రెస్ పాలనలో ఎగుమతులు 273% పెరగగా, బీజేపీ హయాంలో కేవలం 76% వృద్ధి కనిపించింది. విదేశీ పెట్టుబడుల విషయంలో కూడా కాంగ్రెస్ పాలనలో 646% వృద్ధి సాధించగా, బీజేపీ కాలంలో 79% మాత్రమే పెరిగింది. ద్విచక్రవాహనాల అమ్మకాలు కాంగ్రెస్ హయాంలో 158% పెరగగా, బీజేపీ పాలనలో 23% మాత్రమే పెరిగాయి. అదేవిధంగా, కార్ల అమ్మకాలు కాంగ్రెస్ కాలంలో 145% వృద్ధి చెందగా, బీజేపీ హయాంలో 65% పెరిగాయి.ప్రభుత్వ అప్పు కాంగ్రెస్ పాలనలో 217% పెరగగా, బీజేపీ హయాంలో 189% వృద్ధి నమోదైంది, ఇది కొంతమేర ఆర్థిక క్రమశిక్షణను సూచిస్తుంది. అయితే, బీజేపీ పన్నులు పెంచడం, ఖర్చులు పెంచడం వంటి విధానాలు ఆర్థిక ప్రగతిని కొంతమేర పరిమితం చేశాయి.మోదీ “మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నెన్స్” అనే నినాదంతో అధికారంలోకి వచ్చినప్పటికీ, ఎస్‌బీఐ, బీఎస్‌ఎన్‌ఎల్ వంటి సంస్థలకు ప్రత్యేక సాయం అందించడం, సోషలిస్టు ఆంక్షలు విధించడం వంటి చర్యలు ఆర్థిక సంస్కరణలకు అడ్డంకిగా నిలిచాయి. హిందుత్వ ఎజెండాపై దృష్టి సారించినప్పటికీ, అభివృద్ధి లక్ష్యాల్లో బీజేపీ విఫలమైందనే విమర్శలు ఉన్నాయి.

# గాల్లో రాయి వేశారా... భేటీ రహస్యం ఏంటీ

**హైదరాబాద్ :** రాజకీయాల్లో శాశ్వత శత్రువులు.. శాశ్వత మిత్రులు ఉండరు. ఎవరి అవసరం వారికి ఉంటుంది. సిద్ధాంతాల పరంగానే విభేదించుకుంటారు. అవసరం ఉన్నప్పుడు కలుసుకుంటారు, కలిసి పోటీ చేస్తారు. పొత్తు పెట్టుకుంటారు.. మద్దతు ఇచ్చుకుంటారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన పార్టీ టీఆర్ఎస్. నాడు రాష్ట్ర విభజనను తెలుగుదేశం పార్టీ వ్యతిరేకించింది. దీంతో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆయన కొ ?కు కేటీఆర్ టీడీపీని ఆంధ్రా పార్టీగానే చూశారు. కానీ, రాష్ట్ర విభజన తర్వాత ఓటుకు నోటు కేసులో చంద్రబాబునాయుడును బుక్‌చేసి హైదరాబాద్ నుంచి పంపించారు. అప్పటి నుంచి టీడీపీ, టీఆర్ఎస్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. గతంలో టీడీపీతో కలిసి పోటీ చేసిన కేసీఆర్.. రాష్ట్ర విభజన తర్వాత ఒక్కసారి కూడా కలవలేదు. కానీ, కేటీఆర్ ఇటీవల లోకేశ్‌ను రహస్యంగా కలిసినట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఈ సమావేశాల వెనుక ఉద్దేశం ఏమిటని రేవంత్ ప్రశ్నించారు. ఈ ఆరోపణలు రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.రేవంత్ రెడ్డి జులై 17న ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, కేటీఆర్ లోకేష్‌ను అర్ధరాత్రి సమయంలో రహస్యంగా కలిశారని ఆరోపించారు. ఈ సమావేశాలు జీహెచ్‌ఎంసీ ఎన్నికలకు సంబంధించినవా లేక ఆంధ్రా సెటిలర్స్ ఓట్లను ప్రభావితం చేయడానికి సంబంధించినవా అని ప్రశ్నించారు. అదనంగా, కేటీఆర్ స్నేహితుడు కేదార్ దుబాయ్‌లో డ్రగ్స్ వాడి మరణించిన ఘటనను ప్రస్తావిస్తూ, దానికి సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులను తెలంగాణకు తెప్పించినట్లు చెప్పారు. ఈ ఆరోపణలు రాజకీయంగా కేటీఆర్‌ను ఇరుకున పెట్టే ప్రయత్నంగా కనిపిస్తున్నాయి, కానీ వీటికి ఆధారాలు లేవు.కేటీఆర్ ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. జులై 18న ఒక ఇంటర్వ్యూలో, లోకేష్‌ను కలవలేదని, అవసరమైతే పట్టపగలు కలుస్తానని, లోకేష్ తనకు సోదరుడిలాంటి వ్యక్తి అని అన్నారు. రేవంత్ ఆరోపణలకు ఆధారాలు చూపాలని సవాల్ చేసిన కేటీఆర్, ఈ వివాదాన్ని రాజకీయ కుట్రగా అభివర్ణించారు. అయితే రేవంత్ ఆరోపణలకు సమాధానంగా ఆధారాలు ఇంకా బహిర్గతం కాలేదు.లోకేష్ (టీడీపీ), కేటీఆర్ (బీఆర్ఎస్) రెండు వేర్వేరు రాష్ట్రాలు, రాజకీయ భావజాలాలకు చెందిన నాయకులు. అయినప్పటికీ, రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న సాంస్కృతిక, రాజకీయ సంబంధాలు ఇటువంటి సమావేశాల ఊహాగానాలకు ఆస్కారం ఇస్తాయి. జీహెచ్‌ఎంసీ ఎన్నికలలో ఆంధ్రా సెటిలర్స్ ఓట్లు కీలకం కావడం, రెండు రాష్ట్రాల మధ్య వాణిజ్య, రాజకీయ సహకార అవసరాలు ఈ ఆరోపణల వెనుక కారణాలుగా ఉండవచ్చు. అయితే, ఈ సమావేశాలు నిజంగా జరిగాయా లేక రాజకీయ ఎత్తుగడల కోసం సృష్టించబడిన కథనమా అనేది స్పష్టత రావాల్సి ఉంది.

# జ్యోతిలక్ష్మి ఎంత చేసిందో తెలుసా

**సిమ్లా :** సంసార జీవితాన్ని వద్దనుకున్నారు. ఉప్పూకారాన్ని దూరం పెట్టారు. మమకారాన్ని కాదనుకున్నారు. ఒంటికి వేరే దుస్తులను ధరించి.. వారి బతుకేదో వారు బతుకుతున్నారు. దేవుడి సేవలో తరిస్తున్నారు. సంసారం వద్దని.. సన్యాసముద్దని జీవిస్తున్నారు. కానీ అలాంటి వారి జీవితంలోకి జ్యోతిలక్ష్మి లాగా వచ్చింది. కనిపించి కనిపించినట్టు.. చూపించి చూపించినట్టు రెచ్చగొట్టింది. ఇంకేముంది ఇన్నాళ్లపాటు దూరమైనది దగ్గరికి రావడంతో వారిలో ఏవో కోరికలు కలిగాయి. ఇక్కడే థ్రిల్లర్ సినిమాను మించిన ట్విస్ట్ చోటుచేసుకుంది.బౌద్ధ సన్యాసులను లక్ష్యంగా చేసుకుని ఓ యువతి వలపు వల విసిరింది. తన చేతలతో, చూపులతో రెచ్చగొట్టింది.. దీంతో ఇన్నాళ్లపాటు స్తబ్దుగా ఉన్న వారి లో “ మగతనం” ఒక్కసారిగా బుసలు కొట్టింది. ఆడ తోడు కోసం తహతహలాడింది. వారిలో ఆత్రుతను పెంచిన ఆ యువతి అసలు కథ మొదలుపెట్టింది.. ప్రతిరోజు వారి దగ్గరికి రావడం.. రకరకాల మాటలు చెప్పడం.. రెచ్చగొట్టే చేష్టలకు పాల్పడడంతో వారు తట్టుకోలేకపోయారు. ఆ సుఖం ఎప్పుడెప్పుడా అని తాపత్రయపడ్డారు. వారి తొందరను అర్థం చేసుకున్న ఆమె మరింత ఉద్రేక పరిచింది. దీంతో తట్టుకోవడం వారి వల్లకాలేదు. ఇదే అదునుగా ఆమె తన అసలు రూపాన్ని ప్రదర్శించింది. వారితో అత్యంత సన్నిహితంగా ఉండటం మొదలుపెట్టింది. వాటన్నిటిని వీడియోలు తీసింది. ఫోటోలు కూడా తీసింది. ఆ తర్వాత వాటిని అందరికి చూపిస్తానంటూ బెదిరించడం మొదలుపెట్టింది. ఇలా తొమ్మిది మంది సన్యాసులను సన్నాసులను చేసింది. 102 కోట్లు వసూలు చేసింది.. ఆమె దెబ్బకు ఒక వ్యక్తి సన్యాసం కూడా వదిలిపెట్టాడు.ఈ విషయం అక్కడ పోలీసులకు తెలిసింది.. పోలీసులు అత్యంత గోప్యంగా దర్యాప్తు మొదలు పెట్టారు. ఆమె బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేయించారు. అదుపులోకి తీసుకొని విచారణ ప్రారంభించారు. ఈ విషయాలు బయటకు రాకుండా ఉండడానికి పోలీసులు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మిస్ గోల్ఫ్ పేరుతో ఇంకా ఎవరైనా బాధితులు ఉన్నారా.. అనే కోణంలో పోలీసులు వివరాల సేకరిస్తున్నారు..” ఈ ప్రాంతంలో బౌద్ధ సన్యాసులు ఎక్కువగా ఉంటారు. వారు ధ్యానం లోనే మునిగి తేలుతూ ఉంటారు.

# అక్రమాణకు గురౌతున్న వక్ఫ్ భూములు

**- హరితవనం చెట్లను తొలగించి భూమి అమ్మకానికి సిద్ధం**

**- హక్కుదారులు కాకపోయినా దౌర్జన్యం**

**మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్)** మహబూబ్ నగర్ జిల్లా హన్వాడ మండలంలోని గుడిమల్కాపూర్ గ్రామంలో వక్ భూములను దర్జాగా అమ్ముకుంటున్నారు. సర్వే నం.49 దండు గడ్డ, 7.07 మెట్ల భూమి మలక్ బాద్‌షా దర్గా పేరు మీదన ఉన్న ఇనాం భూమిని ఇనాం దరాలు గతం వారం రోజులుగా కొంత మంది అవినీతి అధికారుల కనుసైగల్లో అమ్ముకుంటున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఈ భూమి ఊరికి దగ్గరగా ఉన్నందున కొనడానికి గ్రామ ప్రజలు కూడా అసక్తి చూపుతున్నారని రేపు ఎమ్మార్వో అధికారులు పూర్తిగా భూమిని స్వాధీనం చేసుకుంటే బాధితులకు ఎవరు న్యాయం చేస్తారని గ్రామంలో ఎవరు ఈ భూములను కొనుక్కోవద్దని అక్కడ కొంతమంది నాయకులు తెలిపిన పట్టించుకోవడం లేదన్నారు. ఇది పక్కన పెడితే ఇదే బీఆర్ ఎస్ ప్రభుత్వం హరితవనం, గ్రామ వైద్యశాల, అంగన్ వాడీలు కట్టారు. ఇందుకు గాను బాధితుడికి తగిన నష్టపరిహారం ఇస్తామని హామి ఇచ్చారు. కానీ ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదు. అయితే గురువారం రాత్రి స్థలంలో సాగు చేసుకుంటున్నా వ్యక్తులు గ్రామంలోని కొంతమంది సన్నిహితులతో కలిసి హరితవనంలోని మొత్తం చెట్లను నరికివేశారని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ వనంలోని చెట్లన్ని కొట్టేసి అమ్ముకోండి నేను లెటర్ రాసి ఇస్తానని ప్రస్తుత ఓ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అన్నారని వారు ఊర్లో చెప్పుకుంటున్నట్లు ప్రజలు వాపోతున్నారు. వక్ఫ్ భూములను ఇంత దౌర్జన్యంగా అమ్మకాలు కొనుగోలు చేస్తుంటే మండలో ఎమ్మార్వో, ఆర్ ఐ లు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారికి ఈ భూమిలో ఎలాంటి వాటా లేదని కేవలం కొంతమంది రాజకీయ నేతలు గ్రామ పెద్దల సహకారంతోనే చెట్ల నరికి వేతకు పాల్పడ్డారని వాపోతున్నారు. ఇట్టి ఇనాం భూమిని వీర్వో భరత్ గ్రామంలోని వేరే వ్యక్తి పేరుమీదుగా కొన్నడని పుకార్లు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాల్సిన వ్యక్తి ఇలా చేయడంతోనే ప్రజలు ముందడుగు వేశారేమో నని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజలకు సేవ చేయకుండా ఇనాం భూములను కొనుగోలు చేయడం ఏమిటని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో అవినీతి అధికారులు ఉండడంతోనే ప్రభుత్వ భూములు కబ్జాలకు గరౌతున్నాయంటున్నారు. ఇంత జరుగుతున్న ఎమ్మార్వో కిషన్ నాయక్ స్పందించక పోవడంలో అంత్యర్యామేమిటో. దీని వెనకాల రాజకీయ ప్రలోభం ఉందనే వార్తలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా వక్ఫ్ భూములను కాపాడుకోవల్సిన బాధ్యత వక్ బోర్డు అధికారులకు ఉందని ప్రజలంటున్నారు. ఈ స్థలాల అమ్మకాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వక్ బోర్డు అధికారులు, ఎమ్మార్వో కిసన్ నాయక్ వెంటనే స్పందించి భూమి వక్ భూములు అక్రమించిన వారిపై, అమ్మకుని సొమ్ము చేసుకున్న వారిపై, కొన్నవారిపై అలాగే హరిత వనంలోని చెట్లను నరికి వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల ప్రజలు కోరుతున్నారు.



# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే సత్యం పరామర్శ..! ప్రగాఢ సంతాపం..!!



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** చొప్పదండి నియోజకవర్గం, బోయినిపల్లి మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన పొన్నాల కనుకవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో శనివారం చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# బోయినిపల్లి ప్రెస్ క్లబ్ కు కుర్చీలు,టేబుల్ అందజేసిన గుప్తదాత

**- దాతకు కృతజ్ఞతలు తెలిపిన ప్రెస్ క్లబ్ సభ్యులు**



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో గల మండల ప్రెస్ క్లబ్ సభ్యుల సౌకర్యార్థం పేరు వెల్లడించడానికి ఇష్టపడని మండలంలోని ఓ గుప్తదాత సౌజన్యం తో రూ.20 వేలు విలువ గల కుర్చీలు, టేబుల్, తదితర నిర్వహణ సామగ్రిని అందజేసి, వారి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పట్నం ప్రసాద్, తదితర సభ్యులు సదరు గుప్త దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటలతో రైతులకు అధిక లాభాలు

**- చొప్పదండి ఎమ్మెల్యే**

**- డాక్టర్ మేడిపల్లి సత్యం**

**- మర్లపేటలో ఆయిల్ పామ్ తొలి గెలల కోత ప్రారంభం**

**- రైతులకు ఒప్పంద పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే : డాక్టర్ మేడిపల్లి సత్యం**





**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండలం, మర్లపేట గ్రామంలో శనివారం ఆయిల్ పామ్ పంట తొలి గెలల కోత కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రైతులు ఆధునిక పంటలవైపు దృష్టి సారించాలి. ఆయిల్ పామ్ లాంటి వాణిజ్య పంటలు మంచి ఆదాయాన్ని అందిచగలవు. నేను కూడా ఈ పంట సాగు చేస్తాను," అని అన్నారు. అనంతరం ఆయిల్ పామ్ కొనుగోలు ఒప్పంద పత్రాలు రైతులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి. శేఖర్, జిల్లా ఉద్యానాధికారి లత, వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ నారాయణ రెడ్డి,ఎంపీడీఓ జయశీల, మండల వ్యవసాయాధికారి ప్రణీత, ఉద్యాన శాఖ అధికారులు లోకేష్ ,గోవర్ధన్, ఏఈఓ రజిత,గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు ప్రియునిక్ కంపెనీ జీఎం మల్లేశ్వరరావు, జోనల్ మేనేజర్ రోహిత్, జిల్లా మేనేజర్ ప్రేమ్ సాయి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుకు రూ.5 లక్షలు విలువగల రైతు భీమా ప్రొసీడింగ్ కాపీ అందజేత



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** చొప్పదండి నియోజకవర్గంలోని బోయినిపల్లి మండలానికి చెందిన జగ్గారావుపల్లి గ్రామ రైతు చాడ జైపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా పథకం ద్వారా అందించే రూ. 5 లక్షల నష్టపరిహారానికి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని శనివారం చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... "రైతు కోసం నిరంతరం పాటుపడే ప్రభుత్వం ఈ భీమా పథకాన్ని అమలు చేసింది. రైతు మృతికి ఆప్తుల బాధ తీరదు గానీ, వారి కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడే ఉద్దేశంతో ఈ పథకం రూపొందించబడింది" అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ





**తార్నాక(ప్రశ్న న్యూస్)** తార్నాక నారాయణ పాఠశాలలో బోనాల జాతర సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు అమ్మవారు, పోతురాజులు వేషధారణలో వచ్చి నృత్య ప్రదర్శన చేసి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిఎం గోపాల్ రెడ్డి, ఏజిఎం బాల పరమేశ్వరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పండుగలు పాఠశాలలో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన ఆచార, వ్యవహారాలు తెలపడమే కాక ఈ బోనాల పండుగను ఎందుకు జరుపుకుంటారో దాని యొక్క విశిష్టత గురించి వివరించి బాల బాలికల్లో మన పండుగలు, సంప్రదాయాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిసిపాల్ పర్వీన్, ఈ చాంప్స్ ఆర్డినేటర్ లక్ష్మి భవాని, ఈ- కిడ్జ్ కో-ఆర్డినేటర్ నూర్, ఈ చాంప్స్ వీపీ సరిత, ఈ- కిడ్జ్ షాహీన్, ఏఓ మహేందర్, పిఈటి నరేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆత్మహత్య



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ లాడ్జిలో మెదక్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఉరి వేసుకొని చనిపోయిన ఘటన కలకలం రేపింది. మెదక్ పట్టణానికి చెందిన ప్రభుత్వ టీచర్ కాముని రమేష్ మేడ్చల్ లోని ఓ లాడ్జిలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. చనిపోయే ముందు తన చావుకు ఫ్రెండ్స్ వేధింపులే కారణమని సెల్ఫీ వీడియో తీసి ఫ్రెండ్స్ కు పంపించాడు. మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం సర్దన గ్రామంలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్న కాముని రమేష్ అప్పుల పాలయ్యాడు. అయితే అప్పులు ఇచ్చిన వారు ఒత్తిడితో మెదక్ లో ఉన్న బిల్డింగ్, ప్లాట్లు అమ్మి అప్పులు చెల్లించాడు. ఆస్తులు అమ్మి అప్పులను తీర్చినప్పటికీ ఇంకా డబ్బులు బాకీ ఉన్నావని కొందరు వేధింపులకు పాల్పడ్డారని, కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేసి మానసికంగా నా భార్య పిల్లలను వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. నన్ను చంపే ప్రయత్నం కూడా చేశారని నాకు వీటిని తట్టుకునే శక్తి ఓపిక లేక మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకుంటున్నా అంటూ సెల్ఫీ వీడియోలో ఆరోపించారు. నా మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, నా భార్యాపిల్లలు రోడ్డు మీద పడకుండా ఆదుకోవాలని సెల్ఫీ వీడియోలో వేడుకున్నాడు.

# "18 నేలల్లో"25 కేసులు, ఆయన తగ్గేదెలా:క్రిశాంక్



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై సికింద్రాబాద్ మారెడ్ పల్లి పోలీస్ స్టేషన్లో భారసా నేతల పై కేసులు నమోదు చేసిన విషయం విదితమే! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధువులు చేస్తున్న కుంభకోణాలపై ప్రశ్నిస్తూ జేబీఎస్ వద్ద "ఏ టు జెడ్" పేరుతో హొర్డింగు ఏర్పాటు చేసిన ఇద్దరు వ్యక్తులను ఉత్తర మండల టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు.ఈ నేపథ్యంలో టాస్క్ ఫోర్స్ పోలీసులు బాపూజీ నగర్ కు చెందిన కళ్యాణ్ సందీప్,పికెట్ లక్ష్మీ నగర్ కు చెందిన సాయికిరణ్ లను మారేడుపల్లి పోలీసులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ మన్నె క్రిశాంక్ బిఆర్ఎస్ న్యాయ విభాగంతో కలిసి మారేడుపల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకుని ఇన్స్పెక్టర్ తో మాట్లాడి నోటీసులు తీసుకొని బయటకు వచ్చారు. ఈ సందర్భంగా మన్నె క్రిశాంక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ప్రశ్నిస్తే తమపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో జరుగుతున్న అవినీతి కుంభకోణాలను ఎండగట్టినందుకు తమపై కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వైఫల్యాలను రేవంత్ రెడ్డి కుటుంబీకులు చేస్తున్న అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు వారు చేస్తున్న తప్పిదాలు ఆగడాలు కుంభకోణాలు వాస్తవం కాదా అని ప్రశ్నించారు.డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును 300 కోట్లను సోద కంపెనీ యజమాని రేవంత్ రెడ్డి బావమరిదికి అప్పగించడం పై కేటీఆర్ ప్రశ్నించడం తప్పా అని అన్నారు.18 నెలలలో రేవంత్ రెడ్డి సర్కార్ తనపై 25 అక్రమ కేసులు బనాయించిందని అన్నారు. బ్యానర్లు కట్టిన వారితో పాటు ముద్రించిన వ్యక్తులను (ప్రింట్ చేసిన వారిని)సైతం తీసుకురావడం హేయమైన చర్య అని అన్నారు.

# 42 శాతం అమలు చేయాల్సిందే

**- డా. జుజ్జవరపు పూర్ణచంద్ర రావు**




**తార్నాక(ప్రశ్న న్యూస్)** రాష్ట్రం ప్రకటించిన బీసీలకు 42శాతం రిజర్వేషన్లు తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఆల్ ఇండియా బిఎస్పీ పార్టీ జాతీయ కోఆర్డినేటర్, విశ్రాంత డిజిపి డా. జుజ్జవరపు పూర్ణచంద్ర రావు. శనివారం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఠాగూర్ ఆడిటోరియంలో ఆల్ ఇండియా ఓబిసి అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసి దూందాం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయంపై దృష్టి సారించాలని కోరారు. 42 శాతం బీసీలకు అమలు చేయకపోతే జరిగే పరిణామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఇటీవల తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అనుచరలు దాడికి గురైన తీన్మార్ మల్లన్నను డా. జుజ్జవరపు పూర్ణచంద్ర రావు పరామర్శించారు. దాడికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బీసీలు ఎదగడం అగ్రవర్ణాలకు నచ్చడం లేదని అందుకే దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. బీసీల పై దాడి జరగకుండా బీసీ రక్షణ చట్టం తేవాలని మల్లన్న పై దాడి జరిపిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని మరలా దాడులు జరపకుండా శాంతి భద్రతలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వర్షంలో సైతం ప్రజల కోసం: ఎమ్మెల్యే

**బోయిన్ పల్లి ఆరో వార్డులో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటన.**

**మర్రి రాంరెడ్డి కాలనీ, హర్షవర్ధన్ కాలనీ, సీతారాం పూర్ పరిసర ప్రాంతాల్లో వర్షం ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే**



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరంలో గత రెండు రోజులుగా సాయంత్రం సమయంలో మాత్రమే భారీ వర్షాలు నమోదు కావడం, సిటీలో ఉన్న ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు జలమయం, దీనికి తోడు డ్రైనేజీ పొంగి పొర్లడం మున్సిపల్ అధికారులను, సిబ్బందిని పరిషాన్ చేసింది.ఈ నేపథ్యంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ఆరో వార్డులో నిన్న కురిసిన భారీ వర్షానికి బోయిన్ పల్లి వార్డు 6 లోని మర్రి రాంరెడ్డి కాలనీలో ఉన్న నాలా సైజ్ చిన్నదిగా ఉండడంతో సీతారామ పురం,భారతీ ఎవెన్యూ, రామన్న కుంట చెరువు ప్రాంతాల్లో వర్షపు నీరు ఇళ్లలోకి వచ్చి తీవ్ర ఇబ్బందులకు గురవడంతో ఎమ్మెల్యే శ్రీ గణేష్ యుద్ధప్రాతిపదికన అధికారులను అప్రమత్తం చేసి ఆ వర్షపు నీరు బయటకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వర్షపు నీటికి బురద తోడావడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులతో పాటు వాహనదారులు పడిపోయే ఆస్కారం ఉందని వీలైనంత త్వరగా బయటకు ఎత్తిపోసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు.ఎమ్మెల్యే శ్రీ గణేష్ లోతట్టు ప్రాంతాలను సందర్శించి పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు.ఆ సందర్భంలో ఆయన కూడా కురుస్తున్న వర్షంలో తడిసి ముద్దయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు 10 ఏళ్లుగా ఈ సమస్యలను పట్టించుకోకపోవడంతో ప్రస్తుతం ఈ దుస్థితి ఏర్పడింది ఎన్నో ఏళ్ల నుంచి అధికారం వెలగబెట్టిన వారు ఎందుకు ఈ సమస్యను పట్టించుకోలేదని ఆయన నిలదీశారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని చేపట్టడంతో కంటోన్మెంట్ బోర్డుకు చెందిన భూములను తీసుకుని దాని పరిహారం కింద 303 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉండగా ఆ నిధులు కంటోన్మెంట్ బోర్డుకే చెందే విధంగా జీవో ఇప్పించి ఆ నిధులు బోర్డుకు వచ్చే విధంగా కృషి చేశారని,ఈ ప్రాంత ఎంపీగా కూడా పనిచేసిన రేవంత్ రెడ్డికి ఈ ప్రాంత సమస్యలు తెలిసి ఉండడంతో,అలాగే కంటోన్మెంట్ బోర్డుకు నిధులు లేవనే విషయం కూడా తెలిసినందున రాష్ట్ర ప్రభుత్వం రక్షణ శాఖకు చెల్లించాల్సిన 303 కోట్ల రూపాయలను కంటోన్మెంట్ బోర్డుకి వచ్చే విధంగా కృషి చేశారని,వచ్చిన 303 కోట్ల నిధులతో కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలాలు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ,అంతర్గత రహదారులు అభివృద్ధి చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యేగా నేను కూడా తీవ్రంగా కంటోన్మెంట్ బోర్డు పై ఒత్తిడి తీసుకు వస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్,మార్కెట్ కమిటీ సభ్యులుశరత్,శ్యామ్యూల్, లోకేష్,భాగ్యా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి అమ్మవారికి సారే సమర్పించిన

# జవహర్ నగర్ పద్మశాలి సంఘం



**జవహర్ నగర్(ప్రశ్న న్యూస్)** ఆషాడ బోనాల పండుగ సందర్భంగా జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్లోని శ్రీమహంకాళి అమ్మవారికి పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సారె సమర్పించారు. పద్మశాలి సంఘం అధ్యక్షులు పాము బుచ్చయ్య, ప్రధాన కార్యదర్శి రేగొండ ముకుందం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం బాలాజీనగర్లోని శ్రీశివ భక్త మార్కండేయస్వామి ఆలయం నుంచి డప్పు చప్పుళ్లతో పద్మశాలి కులస్తులు అందరు మహంకాళి ఆలయం వరకు భారీ ఉరేగింపుగా బయలుదేరి వెళ్లారు. గుడి చుట్టు ప్రదక్షణలు చేసి సంఘం ప్రతినిధుల చేతులమీదుగా అమ్మవారికి సారె సమర్పించారు. పసుపు, కుంకుమ, గాజులు, జాకెట్, చీర, పూలు, పలురకాల పడ్డుతో సారెను



సమర్పించారు. ఈసందర్భంగా అధ్యక్షులు పాము బుచ్చయ్య మాట్లాడుతూ... బోనాల జాతరను పురస్కరించుకుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రతి యేటా అమ్మవారికి సారె సమర్పించడం జరుగుతుందన్నారు. తాను అధ్యక్షులుగా ఉన్నసమయంలో కమిటీ సభ్యులు, కులస్తులతో కలిసి అమ్మవారికి సారె సమర్పించడం చాలా సంతోషుగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రేగోటి సురేష్, ఉపాధ్యక్షులు సుంచు సిద్దిరాములు, పాము భాస్కర్, ఎస్ మార్కండేయ, కోశాధికారి శివరాములు, సహాయ కోశాధికారి కందకట్ల శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు వీరబత్తిని నర్సింహులు, కోమటిశాలి కృష్ణ, ఆర్గనైజర్ చిరుమల్ల నర్సింహులు, ప్రచార సహాయ కార్యదర్శి బొమ్మ రమేష్, డాక్టర్ శ్రీనివాస్, వంగ బాలాజీ, జయరాజ్, సత్యనారాయణ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# అర్బన్ మండల విద్యాధికారిగా బాణాల సదానందం బాధ్యతలు స్వీకరణ




**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండల విద్యాధికారిగా బాణాల సదానందం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల వనరుల కార్యాలయంలో సిబ్బంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయనకు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. సదానందం గతంలో వివిధ మండలాల్లో విద్యాశాఖలో సేవలందించి మంచి పేరు పొందారు. విద్యారంగ అభివృద్ధి, పాఠశాలల్లో క్రమశిక్షణ, గుణాత్మక విద్యాపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. “పిల్లలకు ఉత్తమ విద్య అందించేందుకు ఉపాధ్యాయులతో సమన్వయంతో ముందుకు సాగుతాం” అని చెప్పారు. అలాగే మున్ముందు పాఠశాలల సందర్శనల ద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపరచే దిశగా చర్యలు తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి

# కొత్త రేషన్ కార్డులు అందిస్తాం





**వాజేడు (ప్రశ్న న్యూస్ )** ములుగు జిల్లా వాజేడు మండలంలోని అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు అందిస్తామని భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అన్నారు ములుగు జిల్లా వాజేడు మండలంలో నూతనంగా మంజూరైన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా రైతు వేదిక వద్ద వనమహోత్సవం సందర్భంగా రైతు వేదికలో మొక్కలు నాటడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి కొత్త రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు వాజేడు మండలంలో నూతనంగా 943 కార్డులు అందించగా 739 ఎండింగ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు గత 10 సంవత్సరాల ప్రభుత్వంలో ఏనాడు కూడా పేదవాడికి రేషన్ కార్డులు ఇవ్వడం కానీ యాడ్ చేయడం కానీ జరగలేదని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు రేషన్ కార్డు కలిగి ఉండాలని అదేవిధంగా శ్రీమంతుడు లాగా సన్న బియ్యంతో భోజనం చేయాలని సద్దుదేశంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జిల్లా సివిల్ సప్లై ఆఫీసర్ సయ్యద్ హుస్సేన్ సొసైటీ అధ్యక్షులు ఎగ్గడి అంజయ్య ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు ఎమ్మార్వో శ్రీనివాసు ఆర్ఐ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్**



**ములుగు (ప్రశ్న న్యూస్)** ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ములుగు నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కష్ట పడి ప్రతి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి ములుగు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే 100 శాతం విజయాన్ని సాధించేలా పని చేయాలని సూచించారు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ విజయంలో భాగస్వాములు కావాలని చెప్పారుపార్టీలో కష్ట పడ్డవారికి కచ్చితంగా గుర్తింపు లభిస్తుంది అని పదవుల కోసం కాకుండా పార్టీ కోసం పనిచేయాలని కష్ట పడి పని చేసిన వారిని పార్టీ , మంత్రి సీతక్క గుర్తిస్తుందని అన్నారు.ఈ సమావేశంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, మహిళ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ నాయకున్నీ

# పరామర్శించిన కుంజా సూర్య

**అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని**

**ధైర్యం ఇచ్చిన యువజననేత కుంజా సూర్య**



ములుగు (ప్రశ్న న్యూస్) ఇటీవలకాలంలో అనారోగ్యంతో బాధపడుతూ,హన్మకొండలోని రోహిణి ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న వెంకటాపూర్(రామప్ప)మండలంలోని నర్సాపూర్ గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కూన దీపక్ ఆరోగ్యం గురించి తెలుసుకుని ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి,దీపక్ కు ధైర్యాన్ని చెప్పి పరామర్శించిన తెలంగాణా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య వారితోపాటు ములుగు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి వెంకటాపూర్ మండల యూత్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్ యాదవ్ ములుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కల నాగరాజు ములుగు మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి మధు యువనాయకులు గణేష్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

## మేడిపల్లి సత్యం పరిపాలనకు ఆకర్షితులై

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** చొప్పదండి నియోజకవర్గంలో అభివృద్ధి పరంగా శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం అందిస్తున్న ప్రజా సేవ, నీతి ,నిజాయితీతో కూడిన పాలనకు ఆకర్షితులై పలువురు నాయకులు పార్టీ మారారు. బోయినిపల్లి మండలానికి చెందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్ పార్టీ) యువజన విభాగం అధ్యక్షుడు కట్ట గోవర్ధన్ గౌడ్‌తో పాటు మాన్వాడ గ్రామానికి చెందిన సుమారు 20 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీకి వస్తున్న ఈ తరహా చేరికలు ప్రాంతీయ రాజకీయాల్లో మారుతున్న గాలి దిశను సూచిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా

## వారాల నర్సింగం నియామకం హర్షణీయం

**-బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు : ఐల శివరాం**

**- వారాల నర్సింగం కు శివరాం ఘన సన్మానం...! శుభాకాంక్షలు...!!**



**బోయినిపల్లి, (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా పార్టీ సీనియర్ నేత,సామాజిక వేత్త వారాల నర్సింగం నియమితులైన సందర్భంగా బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐల శివరాం శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేసి,శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లిశివరాం మాట్లాడుతూలి “వారాల నర్సింగం నియామకం కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహా న్నిస్తోంది.ఆయన అనుభవం, ప్రజల మధ్య చిత్తశుద్ధితో పనిచేసే తీరు,సామాజిక సేవా అభిరుచి పార్టీ మరింత బలపడుతోంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలకు ఆయన మార్గదర్శనం దోహదపడుతుంది,” అని తెలిపారు.అనంతరం లినూతన ఉపాధ్యక్షుడు వారాల నర్సింగం మాట్లాడుతూలి “పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకానికి రుణపడి పనిచేస్తాను. కార్యకర్తల సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను. ప్రజలకు చేరువయ్యే విధంగా కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి దిశగా నడిపించేందుకు శ్రమిస్తాను,” అని అన్నారు.

# కేంద్రమంత్రి బండి సహకారంతో

## బోయినిపల్లి - మల్లాపూర్ గ్రామాలకు తాగునీటి ఊరట

**-బోర్లు మంజూరు చేసి ప్రజల్లో ఆనందాన్ని**

**నింపిన కేంద్రమంత్రి : బండి సంజయ్**



**బోయినిపల్లి ,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండలంలోని బోయినిపల్లి మండల కేంద్రంతో పాటుగా మల్లాపూర్ గ్రామాలలో తాగునీటి సమస్యలు తీవ్రంగా ఎదురవుతున్న నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో గ్రామాలకు బోర్లు మంజూరు చేయడం జరిగింది. గ్రామ ప్రజలు గత కొంతకాలంగా తాగునీటి కొరతతో తల్లడిల్లుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి చొరవ ఫలంగా బోర్లు మంజూరు కావడం గ్రామాల్లో హర్షాతిరేకాలు రేకెత్తించింది. “నీటి కోసం పరుగులు తీయకుండా ఎదిరిచూసి, దిగులు చెందే రోజులు పోయినట్టే!” అని కొంతమంది మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహాచారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, క్యాతం తిరుపతిరెడ్డి, రాజూరి కిరణ్, బూత్ అధ్యక్షులు బోగోజి గంగాధర్ చారి, మెరుపుల గంగాధర్ గౌడ్, రామానుజం, బ్రహ్మ ప్రసాద్, కళ్యాణం అనిల్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని రెండు గ్రామాల ప్రజలు మాట్లాడుతూ “ఇది మాకు చిన్న విషయం కాదు – జీవనాధారం లాంటి సమస్యకు పరిష్కారం లభించిందని భావిస్తున్నాం,” అని పేర్కొంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీత పాత్రకి సాయిపల్లవినే కరెక్ట్



బాలీవుడ్ లో క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి నటిస్తున్న విషయం తెలిసిందే. అలాగే రావణుడి పాత్రలో యశ్ నటిస్తుంటే.. హనుమంతుడిగా సన్నీ డియోల్ కనిపించనున్నారు. ఇక, ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఎప్పటికప్పుడు మేకర్స్ పంచుకుంటున్నారు. ఇప్పుడు సాయిపల్లవి గురించి మరో ఇంట్రస్టింగ్ విషయాన్ని షేర్ చేశారు. అయితే యానిమల్ మూవీ తర్వాత రాముడి పాత్రకు రణబీర్ కపూర్ ని తీసుకోవడంపై విమర్శలొచ్చాయి. అలాగే సీత పాత్రకు ఎంతోమంది అందమైన హీరోయిన్లను కాదని సాయిపల్లవిని తీసుకోవడంపైనా పెదవి విరిచారు చాలామంది. అయితే ఈ రోల్స్ వీళ్లని ఎందుకు తీసుకున్నామన్న కారణాన్ని మేకర్స్ రివీల్ చేశారు. రాముడిగా రణబీర్ ను తీసుకోడానికి అతనికున్న యాక్టింగ్ టాలెంట్. అలాగే సీతా దేవిగా సాయిపల్లవిని తీసుకోవడానికి కారణం ఆమె గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండటం, అందం కోసం సర్జరీలు చేయించుకోకపోవడం అని మేకర్స్ చెబుతున్నారు. అంటే సర్జరీల అందం కన్నా సహజ అందమే బాగుంటుందనే మెసేజ్ ఇచ్చారు రామాయణ మూవీ మేకర్స్ . రామాయణ సినిమా రెండు భాగాలుగా రానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే విడుదలైన మూవీ గ్లింప్స్ ఈ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ఇందులో భాగంగా మొదటి పార్ట్ 2026 దీపావళికి విడుదల కానుంది. అలాగే రెండో పార్ట్ 2027 దీపావళికి వస్తుందని ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు.

## గాయపడిన షారుక్ ఖాన్.. 'కింగ్' షూటింగ్ వాయిదా!



ఇంటర్నెట్‌డెస్క్: బాలీవుడ్ స్టార్ హీరో షారుక్‌ఖాన్ గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. ఆయన హీరోగా తెరకెక్కుతోన్న 'కింగ్' (King) షూటింగ్‌లో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గాయానికి సంబంధించి పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు. అయితే, అత్యవసర చికిత్స నిమిత్తం షారుక్ అతని బృందం అమెరికా వెళ్లినట్లు ఆంగ్ల మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఓ యాక్షన్ సన్నివేశంలో డూప్ లేకుండా స్టంట్ చేస్తుండగా ఆయనకు గాయాలైనట్లు కథనాలు పేర్కొన్నాయి. అది తీవ్రమైన గాయం కాదని, కండరాల గాయం అని వర్గాలు తెలిపాయి. దీంతో ప్రస్తుతం జరుగుతోన్న 'కింగ్' షూటింగ్‌ను సెప్టెంబర్‌కు వాయిదా వేసినట్లు కూడా వార్తలు వైరల్ అవుతున్నాయి.మొబైల్ ఫోన్ 'డ్రగ్'లాంటిదేనా?మలయాళీ ఫిల్మ్ 'ఈ వలయం' ఏం చెబుతోంది?షారుక్ ఖాన్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కింగ్'. యాక్షన్ కథా నేపథ్యంలో ఈ చిత్రాన్ని సిద్ధార్థ్ ఆనంద్ రూపొందిస్తున్నారు. ఇందులో సుహానాకు తల్లి పాత్రలో రాణీ ముఖర్జీ కనిపించనున్నట్లు సమాచారం. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# ఎప్పుడూ అమ్మతోటే.. లవ్ లో పడే ఛాన్సేది..?



టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల చేతినిండా సినిమాలతో బిజీ బిజీగా గడిపేస్తోంది. తెలుగు, తమిళ్, కన్నడ సినిమాలతో పాటు బాలీవుడ్ ఛాన్స్ లను కూడా అందుకుంటోంది. లేటెస్ట్ గా గాలి కిరీటి రెడ్డితో కలిసి నటించిన జూనియర్ సినిమా రిలీజైంది. ఈ సినిమాలో శ్రీలీలే హీరోయిన్. తన పెళ్లి గురించి ఈ బ్యూటీ క్లారిటీ ఇచ్చేసింది. మరో పదేళ్ల వరకు పెళ్లి గురించి ఆలోచన లేదని చెప్పేసింది. మరి ప్రేమ సంగతి అంటే నో ఛాన్స్ అనేసింది. ఎందుకంటే ఎప్పుడూ షూటింగ్స్ కు వెళ్లినా తన అమ్మ తనతోపాటే ఉంటుందట. అందువల్ల లవ్ లో పడే అవకాశమే దొరకలేదంటోంది భామ. ప్రస్తుతం కెరీర్ పైనే ఫోకస్ పెట్టినట్లు చెబుతోంది. అయితే బాలీవుడ్ హీరో కార్తీక్ ఆర్యన్ తో ప్రేమలో పడిందంటూ ఈమధ్య చాలా రూమర్లు వచ్చాయి. వాటిపై మాత్రం శ్రీలీల క్లారిటీ ఇవ్వలేదు.

# 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఫస్ట్ సింగిల్ 'నువ్వుంటే చాలే'



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్టైనర్ ఆంధ్రా కింగ్. మహేష్ బాబు పి డైరెక్షన్ లో లో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమా 'ఆంధ్రా కింగ్ తాలూకా' షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాకి వివేక్ & మెర్విన్ సంగీతం అందించారు. ఫస్ట్ ట్రాక్ నువ్వుంటే చాలే ప్రోమోస్ పాట పై చాలా బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ లిరికల్ వీడియోను రిలీజ్ చేయడంతో మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. ప్రేమకు హార్ట్ బీట్ ఉంటే అది 'నువ్వుంటే చాలే' లాగానే వుంటుంది. ఈ మెస్మరైజ్ సాంగ్ ఫస్ట్ నోట్ నుంచే మనల్ని అలరిస్తోంది. లిరిక్ రైటర్ గా మారిన రామ్ రామ్ పోతినేని ఈ సాంగ్ కు సాహిత్యం అందించారు. మనసుని కదిలించే ఈ పాట రొమాంటిక్ సాంగ్ ఆఫ్ ది ఇయర్ గా అలరిస్తోంది.

ఈ సినిమాలో కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తుండగా, రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ ఇతర కీలక త్రలు పోషిస్తున్నారు.

# నాగవంశీకి తగిలిన శుక్రవారం షాక్‌లు

టాలీవుడ్లో ప్రస్తుతం మోస్ట్ హ్యాపెనింగ్ బేనర్లలో ఒకటి సితార ఎంటర్టైన్మెంట్స్. ఈ సంస్థను



నడిపించే సూర్యదేవర నాగవంశీ.. ఇండస్ట్రీలో అత్యంత విజయవంతమైన నిర్మాతల్లో ఒకరు. అగ్ర నిర్మాత దిల్ రాజు సైతం.. ఇప్పుడు నాగవంశీ స్ఫూర్తిగా నిలుస్తున్నాడని చెప్పాడంటే తనెంత సక్సెస్ ఫుల్ అన్నది అర్థం చేసుకోవచ్చు. ఐతే అలాంటి నిర్మాత కూడా బాక్సాఫీస్ ఫలితాలను సరిగా అంచనా వేయలేకపోతున్నాడట. ప్రేక్షకులు ఎప్పుడు ఏ సినిమాను ఆదరిస్తారో.. దేన్ని తిరస్కరిస్తారో తనకు అర్థం కావడం లేదని ఆయనన్నారు. తన ప్రొడక్షన్లో వచ్చిన సినిమాలతో పాటు వేరే చిత్రాల ఫలితాలు కూడా తనను ఆశ్చర్యపరుస్తున్నట్లు చెప్పారు. తనకు అలా షాకిచ్చిన మూడు సినిమాల ఫలితాల గురించి ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడారు. గత ఏడాది తమ ప్రొడక్షన్లో వచ్చిన 'గుంటూరు కారం' సినిమాకు ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన పట్ల నాగవంశీ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈ సినిమాను తొలి రెండు రోజులు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్ చేశారని.. కానీ అందులో ట్రోల్ చేయాల్సిన కంటెంట్ ఏముందో తనకు అర్థం కాలేదని నాగవంశీ తెలిపారు. కానీ అదే సినిమా ఓటీటీలో రిలీజ్ చేస్తే గొప్ప ఆదరణ దక్కించుకుందని.. 'గుంటూరు కారం' బాగా లేదని ఒక్కరూ అనలేదని.. అలాంటపుడు ముందు ఎందుకు ట్రోల్ చేశారని నాగవంశీ ప్రశ్నించాడు.ఇక గత ఏడాది తాను ప్రొడ్యూస్ చేసిన 'లక్కీ భాస్కర్' బాక్సాఫీస్ దగ్గర పెద్ద విజయం సాధిస్తుందని అనుకున్నానని.. సినిమా చాలా బాగుందని అందరూ అన్నా సరే దానికి ఆశించిన రెవెన్యూ రాకపోవడం తనకు ఇంకా పెద్ద పజిల్ అని నాగవంశీ తెలిపాడు. ఇక టాలీవుడ్ లేటెస్ట్ హిట్ 'కుబేర' గురించి కూడా నాగవంశీ మాట్లాడాడు. ఈ సినిమా తమిళ ప్రేక్షకుల అభిరుచికి తగ్గ సినిమాలా అనిపించిందని.. కానీ అక్కడ ఆడని ఈ సినిమా తెలుగులో మాత్రం పెద్ద హిట్టయిందని.. ఇది కూడా తనకు షాకే అని నాగవంశీ తెలిపాడు. మనకు అంతా తెలుసు అనుకోవడం తప్పు అని, ప్రేక్షకుల నాడిని ఎవరూ పసిగట్టలేరని నాగవంశీ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డాడు.

# రామ్‌నగర్‌లో చేపలు అమ్మే ఫిష్ వెంకట్,

### టాలీవుడ్ కమెడియన్‌గా ఎలా మారాడంటే..



ఫిష్ వెంకట్ అసలు పేరు మంగళంపల్లి వెంకటేశ్. 1971, ఆగస్టు 3న మచిలీపట్నంలో జన్మించిన వెంకటేశ్, గంగ పుత్రులకు కమ్యూనిటీకి చెందినవాడు. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లోని చింతల్ బస్తీలో పెరిగిన వెంకట్, ముషీరాబాద్, రామ్ నగర్ ఫిష్ మార్కెట్‌లో పని చేశారు.తెలంగాణ యాసలో గంభీర్యమైన వాయిస్‌తో ఫిష్ వెంకట్‌గా మంచి పాపులారిటీ సంపాదించుకున్నారు.నిజానికి ఫిష్ వెంకట్‌కి సినిమాల్లో నటించాలనే ఆసక్తి ఉండేది కాదు. అయితే ఆయన స్నేహితుడు శ్రీహరి, చిన్నతనం నుంచి సినిమాల్లోకి వెళ్లాలని తపన పడేవాడు. దీంతో తనతో పాటు ఫిష్ వెంకట్‌ని కూడా తీసుకెళ్లేవాడు. ఇద్దరూ కలిసి ఎల్బీ స్టేడియం సమీపంలో డ్రామాలు, యాక్టింగ్ ప్రాక్టీస్ చేసేవాళ్లు. సినిమాల్లో వేషాలు ఉంటాయో, ఉండవో తెలీదు. సరిపడా సంపాదన వస్తుందో లేదో తెలీదు. అందుకే సినిమాల్లో నటించడం మొదలెట్టిన తర్వాత కూడా ఫిష్ వ్యాపారాన్ని విడిచిపెట్టలేదు..శ్రీహరి ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'విజయరామరాజు' మూవీలో ఫిష్ వెంకట్‌కి మెయిన్ విలన్ రోల్ ఇవ్వాలని భావించారు. అయితే ఫిష్ వెంకట్, ఆ ఆఫర్‌ని రిజెక్ట్ చేశాడు. శ్రీహరి హీరోగానే వచ్చిన 'ఒరేయ్ తమ్ముడు' సినిమాలో కనిపించిన ఫిష్ వెంకట్, ఆ తర్వాత 'సమ్మక్క సారక్క', 'ఖుషీ', 'ఆది', 'చెన్నకేశవ రెడ్డి' సినిమాలతో బిజీ ఆర్టిస్టుగా మారాడు. ఆర్టిస్టుగా బిజీగా మారిన తర్వాత కూడా రెమ్యూనరేషన్ గురించి ఎప్పుడూ డిమాండ్ చేయలేదట ఫిష్ వెంకట్. ఎంత ఇస్తే, అంత తీసుకునేవాడట. ఈ కారణంగా కొన్ని సినిమాల్లో నటించినా, డబ్బులు కూడా ఇవ్వలేదట. ఫిష్ వెంకట్ భార్య పేరు సువర్ణ. కూతురు శ్రవంతా. మరో ఇద్దరు కొడుకులు కూడా ఉన్నారు..ఫిష్ వెంకట్ కొన్ని తమిళ సినిమాల్లో కూడా నటించారు. 'అదుర్స్', 'డాన్ శ్రీను', 'కందిరీగ', 'ఆంజనేయులు', 'గబ్బర్ సింగ్', 'దేవుడు చేసిన మనుషులు', 'దరువు', 'బలుపు' వంటి దాదాపు 70కి పైగా సినిమాల్లో నటించిన ఫిష్ వెంకట్, చివరికి వైద్య ఖర్చుల కోసం దాతల నుంచి సాయం కోరాల్సి వచ్చింది. కొందరు నటులు ముందుకు వచ్చి, ఆర్థిక సాయం అందించినా సమయానికి కిడ్నీ దాత దొరక్కపోవడంతో ఫిష్ వెంకట్, తన 53 ఏళ్ల వయసులో కన్నుమూశాడు..

## సొంతంగా ప్రైవేట్ విమానం కొన్న సీరియల్ బ్యూటీ...



ప్రస్తుతం స్టార్ హీరోయిన్లతోపాటు సీరియల్ బ్యూటీలకు సైతం విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే. పలు సీరియల్స్ చేస్తూ ఫ్యామిలీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న కొందరు ముద్దుగుమ్మలకు నెట్టింట ఓ రేంజ్ క్రేజ్ ఉంది.తక్కువ సమయంలోనే బుల్లితెరపై తమదైన ముద్ర వేసిన భామలు చాలా మంది ఉన్నారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం ఏకంగా సొంతంగా ప్రైవేట్ జెట్ కొనుగోలు చేసింది. ఇక ఇప్పుడు ఇదే విషయం నెట్టింట హాట్ టాపిక్ అయ్యింది. ఇంతకీ ఆ సీరియల్ బ్యూటీ ఎవరో తెలుసుకోవాలనుకుంటున్నారా.. ? అయితే ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న సీరియల్ అమ్మడి పేరు ఆయేషా. తమిళం, తెలుగు సినీప్రియులకు సుపరిచితమైన పేరు. ఇన్నాళ్లు సీరియల్స్ చేసిన ముద్దుగుమ్మ.. ప్రస్తుతం ల్లోనూ అవకాశాలు అందుకుంటుంది. సీరియల్స్ ద్వారా ఫేమస్ అయిన ఆయేషా.. ఇటీవల హీరో విజయ్ ఆంటోని ప్రధాన పాత్రలో రూపొందిస్తున్న లాయర్ చిత్రంలో ఛాన్స్ కొట్టేసింది. ఈ తోపాటు తమిళంలో వచ్చే సూపర్ క్వీన్ షోలో పాల్గొంటుంది. అయితే కేవలం తమిళంలోనే కాదు.. ఆయేషా తెలుగు ప్రేక్షకులకు సైతం సుపరిచితమే. గతంలో సావిత్రమ్మ గారి కొడుకు సీరియల్ ద్వారా తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత పలు సీరియల్స్ చేసింది. ఇదిలా ఉంటే.. కొన్నాళ్లుగా తెలుగులో సీరియల్స్ చేయడం లేదు ఆయేషా. కానీ తమిళంలో వరుస సీరియల్స్, లతో బిజీగా ఉంటుంది. మరోవైపు నెట్టింట కూడా చాలా యాక్టివ్ గా ఉంటుంది. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంటుంది. తాజాగా ఓ ప్రైవేట్ జెట్ లో కూర్చుని ఫోటోలకు ఫోజులిచ్చింది. ఆఫోటోలను తన ఇన్ స్టాలో షేర్ చేయడంతో.. ఆయేషా నిజంగానే ఫ్లైట్ కొన్నారా అని ప్రశ్నలు కురిపిస్తున్నారు నెటిజన్స్. అయితే ఈ విషయంలో ఇంతవరకు క్లారిటీ రాలేదు.

# వేములవాడలో ఘనంగా సామూహిక మెహందీ ఉత్సవం





**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి, దుర్గవాహిని సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్లో ఘనంగా సామూహిక మెహందీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి మహిళలు, యువతులు భారీగా హాజరై ఈ ఉత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షురాలు రుద్రోజి స్వరూప శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "గోరింటాకు సనాతన హిందూ సంప్రదాయంలో ఆధ్యాత్మిక, శారీరక శుభ్రతకు ప్రతీకగా నిలుస్తుంది. సమిష్టిగా గోరింటాకు వేయడం మహిళా ఐక్యతకు, ఆనందానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు తమ చేతులకు మెహందీ పెట్టించుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యధ్యక్షులు చేపూరి అశోక్, జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, గౌరీశెట్టి శ్రీనివాస్, మామిడిశెట్టి శరత్, కటకం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సవ వాతావరణం మధ్య మహిళలు ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా ఘనంగా నిర్వహించారు.

# కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు

**ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు..**



**మంథని ( ప్రశ్న న్యూస్)** తెలంగాణ బోనాల సందర్భంగా ముందస్తుగా కాకతీయ పాఠశాలలో బోనాల సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరము ఆషాడ మాసంలో నిర్వహించే బోనాల సందర్భంగా కాకతీయ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బోనమెత్తారు. ఈ సందర్భంగా కాకతీయ పాఠశాల ప్రాంగణం నుండి బోనమెత్తి ఊరేగింపుగా రేణుక ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపుగా వెళ్లారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో రేణుక ఎల్లమ్మ గుడి వరకు బోనాలతో అంగరంగ వైభవంగా ఆటపాటలతో ఈ శోభయాత్ర సాగింది. ఈ సందర్భంగా సనాతన ధర్మ ప్రచారకులు రాష్ట్ర కార్యదర్శి రాజమౌళి గౌడ్ మాట్లాడుతూ మన యొక్క తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను అందరికీ తెలియజెప్పడం మన బాధ్యత అని ఇలాంటి కార్యక్రమము మంతిని పట్టణంలో నిర్వహించడం మొట్టమొదటిసారి అని ప్రశంసిస్తూ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డికి భగవద్గీతను అందజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ వానలు బాగా కురవాలని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ అమ్మవారి దీవెనలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. మంతిని డివిజన్లోనే ఇలాంటి కార్యక్రమము నిర్వహించడం మొట్టమొదటిసారి అని అన్నారు. అనంతరము రేణుక ఎల్లమ్మ గుడిలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కాకతీయ పాఠశాల డైరెక్టర్లు కిరణ్ రెడ్డి, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల కన్నీళ్లు పెట్టించే ప్రభుత్వం...!

**మండల బిజెపి అధ్యక్షులు ఘన్పూర్ హరీష్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల పరిధిలోని ఘనాపూర్ ఆయకట్టు పరిహవాక గ్రామాలైన ఏనగండ్ల,పైతర ,కోనాపూర్ తుక్కాపూర్ ఘన్పూర్ , సంగయ్య పేట మరియు కిష్టాపూర్ రాంపూర్ సంబంధించిన రైతులందరూ ఘనపూర్ ఆనకట్ట నీళ్లనే నమ్ముకొని ప్రతి ఏటా రైతులు పంటలను సాగు చేసుకుంటారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు సరైన సమయంలో నీళ్లు వదలకపోవడంతో పూర్తిగా పంట ఎండిపోవడం జరుగుతుంది పంట ఎండిన తర్వాత రైతులు పంట పండించడానికి ఇతరుల చేత అప్పు తేవడం జరుగుతుంది ఈ అప్పును ఎలా తీర్చాలో తెలియలేక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు రైతులు ఆత్మహత్య చేసుకోకుండా ఉండాలంటే సరైన సమయంలో నీటిని వదిలి రైతులకు మేలు చేయడం జరుగుతుంది కొల్చారం మండలం బిజెపి మండల అధ్యక్షుడు ఘన్పూర్ హరీష్ తెలిపారు మరియు ఈ పరివారక గ్రామాలైన రైతులకు ఇప్పటివరకు కనీసం 0.5 టీఎంసీ నీరును సింగూర్ ప్రాజెక్ట్ నుండి ఘన్పూర్ ఆయకట్టుకు విడుదల చేయకపోవడానికి ప్రశ్నిస్తూ అలాగే రైతులకు చేస్తా అన్న రుణమాఫీని చేయకుండా, అర, కోర రుణమాఫీ చేసిరైతులను మోసం చేస్తున్నది అని అలాగే కౌలు రైతులకు ఇప్పటివరకు ఎటువంటి భరోసా అందజేయలేదని, రైతుబంధు కూడా సంవత్సరానికి 15000 ఇస్తానని ఇప్పటివరకు రెండు విడుదలను ఎగ కొట్టి, ఈసారి 9,000 రైతు భరోసా ఇచ్చుకున్నామని గొప్పలు చెప్తున్నారు అని వివరించడం జరిగింది అలాగే ఈ యొక్క ప్రభుత్వం సింగూరు నుంచి ఘన్పూర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయకపోతే పరివాహ చుట్టు పక్కన గ్రామాల రైతులతో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మెదక్ జిల్లా కౌన్సిల్ మెంబర్ ఎంచర్ల శేఖర్ యాదవ్ , బిజెపి పార్టీ నాయకులు వడ్ల చంద్రశేఖర్ , దుర్గాప్రసాద్, ఉషయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధిలో బ్యాంకింగ్ రంగం ప్రథమ పాత్ర పోషించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర మందట 33 మంది ఎల్ డి ఎం లు మరియు ఆర్ఎస్ఈటిఐ (గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ) నుండి 11 మంది డైరెక్టర్లకు ఒక్కరోజు ఓరెంటేషన్ కార్యక్రమం శనివారం హైదరాబాదులో గచ్చిబౌలిలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లర్నింగ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ లొ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై అన్ని జిల్లాల ఎల్ డి ఎం లను ఉద్దేశించి ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని రంగాల అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం చాలా కీలకమైన పాత్ర పోషించాలని తెలిపారు. వ్యవసాయం, స్వయం ఉపాధి, మహిళా సాధికారత, ఇలా ఏ విభాగం తీసుకున్న బ్యాంకింగ్ రంగంతో ముడిపడి ఉంటుందని, అందుకని జిల్లా సమగ్ర అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం తోడ్పాటును ఇవ్వాలని అందుకు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకింగ్ రిలేటెడ్ ప్రభుత్వ పథకాలైన ఇందిర మహిళ శక్తి, రాజీవ్ యువ వికాసం, కార్పొరేషన్ లోన్లు తదితర పథకాలను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా విజయవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సతీష్ కుమార్ జిఎం & ఎస్ఎల్బీసీ , ఎస్బిఐ కన్వీనర్, ఎం జ్ఞాన సుప్రభాత్ జిఎం ఎఫ్ ఐ డి డి ఆర్ బి ఐ నుండి ఆర్బిఐ , ప్రియవ్రత మిశ్రా డీజీమ్ ఏబీయు నుండి ఎస్బిఐ , శ్రీ శ్రీనివాస్ డీజీమ్ నాబార్డ్ మరియు ఎస్ ఎన్ బి సి అధికారులు, ఎల్ డి ఎం లు, డైరెక్టర్లు ఆర్ఎస్ఈటిఐ , లీడ్ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# ఒకేరోజు 8 లక్షల విలువైన 3 ఎల్.ఓ.సి.లు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మానవత్వానికి మరోసారి నిదర్శనంగా నిలిచారు. తన నియోజకవర్గానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న మూడు కుటుంబాలకు ఒక్కరోజులోనే రూ. 8 లక్షల విలువ గల ఆరోగ్య అనుమతి పత్రాలు (ఎల్.ఓ.సీ)మంజూరు చేశారు.సత్వరమే స్పందించిన ఎమ్మెల్యే, నిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి అత్యవసర చికిత్స అందించాల్సిందిగా ఆదేశించారు. వెంటనే ప్రభుత్వ స్థాయిలో సహాయాన్ని పొందేందుకు చర్యలు చేపట్టారు.

**ఎల్.ఓ.సీ లబ్ధిదారులు వివరాలు**

- **జగిత్యాల పట్టణానికి చెందిన హర్షవర్ధన్‌కు రూ. 4.5 లక్షలు**
- **వేములవాడ రూరల్ మండలం-మర్రిపల్లి గ్రామానికి చెందిన గూడ తిరుపతికి రూ. 2.5 లక్షలు**
- **మేడిపల్లి మండలం- కాచారం గ్రామానికి చెందిన రాజ్ కుమార్‌కు రూ. 1 లక్ష**

అత్యవసర చికిత్స కోసం విప్ శ్రీనివాస్ కృషితో లబ్ధి పొందుతున్న బాధిత కుటుంబాలు ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడ ఏరియా ఆసుపత్రిలో అవినీతి, అక్రమాలపై ఆరోపణలు

**- ఆరోగ్య శాఖ కమిషనర్‌కు ఫిర్యాదు**

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ : కనికరపు రాకేష్**

**- సమగ్ర విచారణకు హామీ**



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ ఏరియా ఆసుపత్రిలో గత ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ రాష్ట్ర కమీషనర్ డా. ఎస్. సంగీత సత్యనారాయణకు లిఖితపూర్వకంగా శనివారం ఫిర్యాదు చేశారు.కమీషనర్ కార్యాలయంలో రాకేష్ తన ఫిర్యాదును సమర్పించారు. ఆసుపత్రిలో నెలకొన్న మౌళిక సదుపాయాల లోపాలు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం,ప్రజాధన దుర్వినియోగం వంటి కీలక అంశాలను ఆయన కమీషనర్ దృష్టికి తీసుకెళ్లారు.నిరుపేద రోగులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాన్ని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ ఫిర్యాదును స్వీకరించి, సంఘటనలపై సమగ్ర విచారణ చేపట్టేందుకు హామీ ఇచ్చినట్లు సమాచారం. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.స్థానికంగా ఆసుపత్రి సేవలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్న నేపథ్యంలో ఈ ఫిర్యాదు ప్రాధాన్యత సంతరించుకుంది. త్వరలోనే సంబంధిత అధికారులపై దర్యాప్తు ప్రారంభం అయ్యే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం.

# రుద్రవరం గ్రామంలో బోరు మంజూరు

**- కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం గ్రామంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో బోరు వేయడం జరిగింది. అలాగే మారుపాక, గుర్రంవానిపల్లి గ్రామాలకు కూడా కేంద్ర మంత్రి నిధుల ద్వారా బోర్లు మంజూరయ్యాయి.ఈ బోర్ల మంజూరుకు సహకరించిన జిల్లా బీజేపీ అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్‌కు ఆయా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ "రానున్న రోజుల్లో వేములవాడ అర్బన్ మండలంలోని అన్ని గ్రామాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో నేరుగా ఢిల్లీ నుండి గల్లీ వరకు నిధుల మంజూరు జరుగుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి నర్సింగోజు శంకర్, మండల ఉపాధ్యక్షులు ఎరుగొక్కుల రమేష్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గోనే భాస్కర్, సీనియర్ నాయకులు చల్లా నరసయ్య, అధికార ప్రతినిధి విశ్వనాథం శ్రీధర్, మండల కార్యదర్శి కొలనూరి సంజీవరెడ్డి, మండల కోశాధికారి సోలంకి అరవింద్, నాయకులు పోచంపల్లి భాను, పేరంగని మల్లేశం, ముధం శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు మహేష్, గణేష్ మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ కార్డు రాలేదని తహసీల్దార్ కార్యాలయం ఎదుట దంపతుల భిక్షాటన నిరసన

**- 3 రోజుల్లో కార్డును జారీ చేస్తామని అధికారుల హామీ**



**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఓ దంపతులు భిక్షాటన చేసి వినూత్న నిరసన తెలిపారు. తాళ్లపల్లి అక్షయ్-మమత దంపతులు గత మూడు నెలలుగా రేషన్ కార్డు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమ సమస్యకు పరిష్కారం లేకపోవడంతో ఈ విధంగా నిరసనకు దిగినట్లు తెలిపారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేసిన వారు, "ఓపిక పోయి మీడియా ద్వారా మా సమస్యను తెలియజేయడానికి వచ్చాం" అన్నారు. విలేకరులు విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లిన తర్వాత, అధికారుల ప్రతిస్పందనలో మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏ డీసీపీ వెంకటరమణ**



**కాప్రా (ప్రశ్నన్యూస్)** ప్రతి మానవుడు వ్యక్తిగత శ్రేయస్సును కోరుతూ సమాజ శ్రేయస్సుకు దేశ శ్రేయస్సుకు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని రాచకొండ పోలీస్ కమిషనరేట్ మల్కాయగిరి అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇన్ వెంకటరమణ పేర్కొన్నారు.కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీ శ్రీ విజయ దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ శ్రీ విద్యారణ్య సదనము లో ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ 2025-26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయ చారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా లయన్ వడ్లోజు జ్యోతిర్మయ చారి, ప్రధాన కార్యదర్శి విష్ణుసాయి ప్రసాద్, కోశాధికారి మేకల యాదగిరి, ప్రమాణ స్వీకారం ప్రమాణ స్వీకార చేసారు.కార్యక్రమ ఇన్స్టాలేషన్ అధికారి లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 32సి మొదటి డిస్టిక్ గవర్నర్ కల్యం కృష్ణారెడ్డి వ్యవహరించగా, ఇండక్షన్ అధికారిగా డిస్టిక్ 320 సి రెండవ జిల్లా గవర్నర్గా మండ సురేష్ వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన శ్రేయస్సును వదిలేసి దేశ స్వాతంత్రానికి కృషి చేసిన కరంచంద్ గాంధీ చేసిన సేవలకు గాను మహాత్ముడయ్యాడని, రతన్ టాటా లాంటి గొప్ప వ్యక్తులు తన సంపాదనను సమాజ శ్రేయస్సుకు అందించిన వారిని ఆదర్శంగా తీసుకొని లైన్స్ క్లబ్బులు చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని కోరారు. తాజా మాజీ అధ్యక్షురాలు లయన్ రమాదేవి బాధ్యతలను నూతన అధ్యక్షుడు లయన్ జ్యోతిర్మయాచారి కి ముఖ్య అతిథి చేతుల మీదుగా అందజేశారు.మానవ జన్మ సార్ధకత విలువల గురించి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి పద్య రూపేన వివరించారు. సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మండా సురేష్ అతిధులనుసన్మానించడంతోపాటు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్ సి సుజాత, లైనింగ్ గైడ్ విజయ్ కుమార్,హనుమంతరావు,డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ రవికుమార్, మాస్టర్ శర్మని లయన్ శ్రీనివాస్ రెడ్డి కేసరి, ఇన్స్టాలేషన్ ఆఫీసర్స్ లైన్ కలకొండ బిక్షపతి చారి, మిట్టపల్లి విజయ్ గౌడ్, సీనియర్ డిస్టిక్ లైన్స్ లైన్ నాగన్న, లయన్ మునిరత్నం మాణిక్యరెడ్డి,శ్రీదేవి,రమాదేవి, శేఖర్ రెడ్డి, సునీల్ చారి, కలకొండ మధుసూదన్, పెంటయ్య గౌడ్,మహంకాళి నరసింహ చారి, రెండోది రామాచారి, శ్రీనివాస్ పేరు శ్రీనివాస్ సర్ శేఖర్ రెడ్డి, మూలవర్తి శ్రీనివాస్, మారోజు నరసింహ చారి, సంగమేష్, రేగళ్ల సతీష్ రెడ్డి, నరసింహ చారి, గగన్, శ్రీహరి, ఉపేందర్ రెడ్డి, దుబాయ్ రావు, వెంకటేష్, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అలంకారంలో శర్మద

**బడంగ్ పేట్(ప్రశ్నాన్యూస్)** ఆషాడమాస బోనాల సందర్భంగా హైదరాబాద్ మహనగరలో పండగ వాతావరణం చోటుచేసుకుంది. బోనాల పండగ సందర్భంగా వాడవాడల అమ్మవారి ఆలయాలను రంగురంగుల విద్యుత్తు దీపాలతో అంత్యంత సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ఈ నేపద్యంలో బడంగ్ పేట్ పరిధిలోని శ్రీసాయి బాలాజీ హోమ్స్,రోడ్ నంబర్ 10 లోని ప్రముఖ వేద పండితులు శ్రీరాంశర్మ తన మనవరాలైన శర్మదకు జగన్మాత అయిన అమ్మగారి అలంకారం చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది.



# మహిళా ఠాణాలు పేరుకేనా

## - మహిళా ఠాణాల్లో మగ పోలీసుల తిష్ట

- ఆడ పోలీసులకూ తప్పని కష్టాలు
- ఉమెన్ పీఎస్'లో పురుష అధికారులెందుకు
- మహిళా పోలీస్ స్టేషన్ లో పురుష బాధితులు వస్తారా.?
- మహిళా బాధితులకు పురుష సిబ్బందితో కొత్త సమస్యలు
- మహిళా సిబ్బందిని సైతం వేధిస్తున్న అధికారులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ మహానగరంలో మహిళలకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మహిళా పోలీస్ స్టేషన్లు ఇప్పుడు అదే మహిళలకు భద్రతకు ముప్పుగా మారుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధిత మహిళలు సహాయాన్ని ఆశించి ఠాణాకు వెళ్తే అక్కడ విధులలో ఉండాల్సిన మహిళా కానిస్టేబుళ్లు, అధికారుల స్థానంలో మగ పోలీసులే ఉండడం ఆందోళన కలిగిస్తోంది. మహిళ పోలీస్ స్టేషన్లో మగ పోలీసులు విధులు నిర్వహిస్తుంటే ఇక మహిళా పోలీస్ స్టేషన్ లో ఎందుకు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొన్ని ఠాణాల్లో మగ పోలీసులు మహిళా ఫిర్యాదుదారులపై బలప్రయోగం, బెదిరింపులు, అసభ్య వ్యాఖ్యలు చేస్తుండటంతో మహిళా హక్కుల సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మహిళా ఠాణాలో మహిళలే వ్యవహరించాలన్న కేంద్ర, రాష్ట్ర పోలీస్ నియమాలు అమలవుతున్నాయా.? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మరి మహిళా పోలీస్ స్టేషన్లలో అధికారులు సిబ్బంది చాలావరకు మగ పోలీసులే ఉండడంతో పేరుకే మహిళా పోలీస్ స్టేషన్లుగా మారాయని వ్యవహారమంతా మగ పోలీసులే చేస్తున్నారని దీనికి పేరు మాత్రం మహిళా పోలీస్ స్టేషన్ అని పెట్టడం విచిత్రంగా మారిందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మహిళ హెడ్ కానిస్టేబుల్స్ ఏఎస్ఐలుగా పదోన్నతి పొంది ఇతర పోలీస్ స్టేషన్లకు ట్రాన్స్ఫర్ చేశారు. అయితే ఆ మహిళా పోలీసులు చాలావరకు మహిళా పోలీస్ స్టేషన్లలోనే విధులు నిర్వహించారు. అయితే ఇప్పుడు ఒక్కసారిగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషనులకు వేయడంతో విధులు ఎలా నిర్వహించాలో అర్థం కాని పరిస్థితిలో ఉండిపోయారు. వాస్తవానికి ప్రమోషన్ వచ్చింది సంతోషమే కానీ అంత చదువు లేకపోవడంతో ఏఎస్ఐ నిర్వహించవలసిన బాధ్యతలు నిర్వహించలేకపోతున్నారు. దానికి తోడు ఉన్నత అధికారులకు చెప్పుకుందాము అంటే స్పందన ఎలా ఉంటుందో అన్న భయాందోళనకు గురవుతున్నారు. అయితే మహిళా పోలీస్ స్టేషన్లలో ఏఎస్ఐలుగా, ఎస్సైలుగా, సీఐలుగా కూడా మగ పోలీసులు ఉన్నారని వాళ్ళని పూర్తిగా తొలగించి మహిళ పోలీసులకు అప్పగిస్తే వాళ్ల బాధలు తప్పడంతో పాటు మహిళా పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళలకు మహిళ పోలీస్ స్టేషన్లకు వచ్చామన్న సంతృప్తి కలుగుతుంది. అయితే మగ పోలీసులే ఉండడం అది మహిళా పోలీస్ స్టేషన్ అయి ఉండడంతో అక్కడికి వచ్చే బాధిత మహిళలు తమ సమస్యలను పూర్తిగా చెప్పుకోలేకపోతున్నారు. సాధారణ పోలీస్ స్టేషన్లో మగ పోలీసులే, మహిళా పోలీస్ స్టేషన్లలో కూడా మగ పోలీసులే మరి అంతా మగ పోలీసులు అయితే మహిళా పోలీస్ స్టేషన్లు ఎందుకో.?

### డిజిపి, సీపీ సీవీ ఆనంద్ రంగంలోకి దిగాలి

ఇప్పటికైనా తెలంగాణ డిజిపి, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, జాయింట్ కమిషనర్ పరిమల హసన్ నూతన జాకోబ్ సహా ఇతర పోలీసు శాఖ ఉన్నతాధికారులు దీనిపై తక్షణ చర్య తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని మహిళ పోలీస్ స్టేషన్లో పూర్తిగా మహిళా సిబ్బంది అధికారులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మంథని కాలేజీ గ్రౌండ్ పంచాయతీలకు అడ్డానా.?

- పంచాయతీల్లో జోక్యం రాజకీయ నాయకులే
- గ్రామాల్లో చిన్న చిన్న గొడవలను కూడా రోడ్డు మీదకు లాగుతూ
- గ్రామాల్లో ప్రతి విషయంలో ఫ్యామిలీ, ఇతర గొడవల్లో జోక్యం
- అందులో గ్రామ పెద్ద మనుషులు, మాజీ సర్పంచ్ లే
- పోలీసు స్టేషన్ లో తమ పలుకు బడి కొరకు పెద్ద మనుషులు ,రాజకీయ నాయకుల ఓవరాక్షన్
- పోలీసు ఉన్నత అధికారులు నిఘా పెట్టీ చర్యలు తీసుకోవాలి
- గ్రామాల్లో ,మంథనిలో పంచాయతీలు జరగకుండా చూడాలంటున్న ప్రజలు
- గ్రామాలలో మంథనిలో ప్రశాంత వాతావరణం పోలీసులే ఏర్పాటు చేయాలి



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలో ఇటీవల పెద్దమనుషుల సమక్షంలో జరిగిన ఓ పంచాయతీలో ఇరు వర్గాల్లో గొడవలకి దిగి కత్తులతో దాడి చేసుకోనీ చనిపోయో దాకా తెచ్చుకుంటున్నారు.ఇక్కడ మంథని కాలేజీ గ్రౌండ్ నాటి నుండి నేటి వరకు పంచాయతీలకు అడ్డాగా మారిందిని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో ఎలాంటి చిన్న చిన్న గొడవలు అయిన దాన్ని మంథని కాలేజ్ గ్రౌండ్ కు గ్రామాల్లోనీ పెద్ద మనుషులు, మాజీ సర్పంచ్ లు పలువురు లాగుతున్నారు. దీంతో ఒకరిపై ఒకరికి గొడవలకు పోయి మనస్పర్థలు వస్తున్నాయి.దీంతో దాడుల వరకు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. గ్రామాల్లో ప్రతి పంచాయతీల్లో రాజకీయ నాయకులే జోక్యం చేసుకుంటున్నారని స్థానికంగా ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. గ్రామాల్లో చిన్న చిన్న గొడవలను కూడా రోడ్డు మీదకు లాగుతూన్నారని పెద్ద మనుషులు రాజకీయ నాయకులనీ స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి .గ్రామాల్లో ప్రతి విషయంలో ఫ్యామిలీ, ఇతర గొడవల్లో జోక్యం చేసుకుని బజారు కు లాగుతూ గ్రామాల్లో పెద్ద మనుషులు, మాజీ సర్పంచ్ లు రెండు వైపుల రెచ్చగొట్టేల నటిస్తూ మంథని పోలీసు స్టేషన్ లాగుతూ సాయంత్రం కాగానే డబ్బు, మద్యం ఖర్చు పెట్టిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో డబ్బులు పెట్టీ పంచాయతీ లు చేసి పంచాయతీ లో పెట్టిన డబ్బులను తీసుకొని ఇవ్వట్లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అందులో గ్రామ పెద్ద మనుషులు, మాజీ సర్పంచ్ లే కీలకమని గుసగుస సాగుతున్నాయి. పోలీసు స్టేషన్ లో అధికారుల వద్ద తమ పలుకు బడి కొరకు పెద్ద మనుషులు ,రాజకీయ నాయకులు డబ్బులు ఖర్చు పెట్టిస్తూ తమ పలుకుబడి చూపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో ఇలాంటి వారు పంచాయతీలు, గొడవలు ప్రోత్సహిస్తూన్నారనీ ప్రజలు అంటున్నారు.గ్రూపులుగా ఏర్పడి, రెచ్చికొట్టే వ్యాఖ్యలు చేస్తూ ఇలాంటి గొడవలు సృష్టిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మంథని మండలంలో నాలుగైదు గ్రామాల నుండి తుమ్మిన, దగ్గిన పంచాయతీలు మంథని పోలీసు స్టేషన్ కు లాగుతున్నారని గ్రామాల్లో అనుకుంటున్నారు. ఇప్పటికైన గ్రామాల్లో పోలీసు అధికారులు నిఘా పెట్టీ పెద్ద మనుషులు, మాజీ సర్పంచ్ లు గానీ ఎంత వారైనా సరే వారి పై చర్యలు తీసుకోనీ గ్రామాల్లో ,మంథని కాలేజ్ గ్రౌండ్ లో పంచాయతీలు జరగకుండా చూడాలని ప్రశాంత వాతావరణము ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు, పలువురు కోరుతున్నారు.

# స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం

- అదుపుతప్పి డ్రైనేజీ లోకి దూసుకెళ్లిన స్కూల్ బస్సు
- విద్యార్థులకు తప్పిన ఘోర ప్రమాదం
- రెండుసార్లు అదే స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం






**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** అదే స్కూలు... అదే బస్సు.. ఇటీవల రెండుసార్లు ఈ స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. గత డిసెంబర్ లో ఈ స్కూల్ బస్సు పంట పొలాల లోకి దూసుకెల్లగా.. తాజాగా డ్రైనేజీలోకి దూసుకెళ్లింది. అప్పుడు అదృష్టం బాగుండి విద్యార్థులు చిన్న చిన్న గాయాలతో బయటపడగా.. తాజాగా జరిగిన ప్రమాదంలో సైతం విద్యార్థులకు ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడం అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గత డిసెంబర్ లో జరిగిన ఘటన సమయంలో బస్సులో 20 మంది విద్యార్థులు ఉండగా తాజాగా జరిగిన ప్రమాదంలో బస్సులో ఆరుగురు విద్యార్థులు ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికి ఏం కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. డిసెంబర్ లో బండ మాదారం వద్ద ప్రమాదం జరగగా, తాజాగా లింగాపూర్ లోని డ్రైనేజీలోకి ఈ స్కూల్ బస్సు దూసుకెళ్లింది.

### విద్యార్థుల భద్రతకు చర్యలు ఏవి?

మేడ్చల్ పట్టణంలోని చాణిక్య విజ్ఞాన్ స్కూల్ బస్సు పదేపదే ప్రమాదాలకు గురవుతున్న ఆ పాఠశాల యాజమాన్యం మాత్రం ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మొదటిసారి ప్రమాదం జరిగిన సమయంలో బస్సును నడిపిన డ్రైవర్ ను తొలగించి ఆయన స్థానంలో మరో డ్రైవర్ ను నియమించి చేతులు దులుపుకున్నారు. నిజానికి డిసెంబర్లో జరిగిన ప్రమాదం సమయంలో అప్పుడు నడుపుతున్నట్లు పలువురు పేరెంట్స్ ఆరోపిస్తున్నారు. అయితే పాఠశాల యాజమాన్యం మాత్రం అలాంటిది ఏమీ లేదని , శుక్రవారం కురిసిన భారీ వర్షంతో రోడ్డుపై వర్షపు నీరు నిలిచి ఉండడం వల్ల అదుపుతప్పి డ్రైనేజీ వైపు దూసుకెళ్లిందని తెలిపారు. విద్యార్థులకు ఏమి కాలేదు కదా, రెండుసార్లు ప్రమాదం జరిగింది మా స్కూల్ బస్సేనని.. అయితే ఏంటి.. విద్యార్థులకు ఏమి కాలేదు కదా... ఎందుకు ఇంత రాద్ధాంతం అంటూ ఆ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తుంది. ఇందులో మా తప్పేం లేదని, రోడ్డుపై పడ్డ వర్షం వల్ల అదుపు తప్పిందని , ఆ సమయంలో ఆరుగురు విద్యార్థులు ఉన్నారని , ఎవరికి ఏం కాలేదని పేర్కొంటున్నారు. విద్యార్థులకు జరగరానిది ఏమైనా జరుగుతే ఎవరు బాధ్యులు అంటూ పేరెంట్స్ ప్రశ్నిస్తున్నారు. ఒకే బస్సు కు రెండుసార్లు ప్రమాదం తప్పడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. చాణిక్య విజ్ఞాన్ స్కూల్ ఎలాంటి భద్రత చర్యలు తీసుకోకుండానే ఆ స్కూల్ బస్సులో విద్యార్థులను ఎక్కించుకొని వస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

### బస్సు కండిషన్ సక్రమంగా లేదు?

బస్సు కండిషన్ సక్రమంగా లేదని, స్టీరింగ్ ఇబ్బంది ఉందని డిసెంబర్ లో జరిగిన ప్రమాదం సమయంలో అప్పటి డ్రైవర్ ఆ పాఠశాల యాజమాన్యం దృష్టి తీసుకెళ్లినట్లు సమాచారం. తాజాగా జరిగిన ప్రమాద సమయంలో సైతం డ్రైవర్ ఈ విషయం పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. డ్రైవర్ సూచనలు పాఠశాల యాజమాన్యం పట్టించుకోకపోవడం తో ఈ ప్రమాదం జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. అయితే పాఠశాల యాజమాన్యం మాత్రం అలాంటిది ఏమీ లేదు అని బస్సు కండిషన్ లోనే ఉందని సమాధానం ఇస్తున్నారు. అయితే కండిషన్ లో ఉన్న బస్సు రెండుసార్లు ఒకే విధంగా ప్రమాదానికి గురి కావడంపై పాఠశాల యాజమాన్యం సమాధానం చెప్పాల్సి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

డ్రైవర్ మద్యం సేవించి ఉన్నాడని ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం జరిగిన ప్రమాద సమయంలో డ్రైవర్ రమేష్ సెల్ ఫోన్ మాట్లాడుతూ బస్సు ను

## వానాకాలం పంటలకు
# నీటివిడుదలకు గ్రీన్ సిగ్నల్

- సాగు నీటి అంశంలో రైతాంగం ఇబ్బంది పడకూడదు
- వర్షాల తీవ్రతను ఎప్పటికప్పుడు సమీక్షించాలి
- విపత్తు నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి
- ఆధునిక పరిజ్ఞానంతో ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ
- ఏరియల్ లిడార్ సర్వే ను త్వరితగతిన పూర్తి చెయ్యాలి
- వ్యవసాయ శాఖాధికారులతో నీటిపారుదల శాఖాధికారులు సమన్వయం చేసుకోవాలి
- నీటిపారుదల శాఖా భూములను పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** వానకాలం పంటలకు సమృద్ధిగా నీరు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట అటు వానాకాలం ఇటు యాసంగి పంటలకు ప్రణాళికా బద్దంగా నీటిని అందించినందుకు అద్భుతమైన ఫలితాలు సాదించామన్నారు. వ్యవసాయశాఖాధికారులతో నీటిపారుదల శాఖాధికారులు సమన్వయం చేసికున్నందునే తెలంగాణా రాష్ట్రం 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించి యావత్ భారత దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ఖరీఫ్ పంటకు నీటి విడుదలతో పాటు ఆధునిక పరిజ్ఞానంతో ఎస్.ఎల్.బి.సి పునరుద్దరణ,నీటిపారుదల శాఖా భూముల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై శనివారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో నీటిపారుదల శాఖాధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,నీటిపారుదల శాఖా సలహాదారు అదిత్యా దాస్ నాథ్,నీటిపారుదల శాఖా సహాయ కార్యదర్శి కే.శ్రీనివాస్, ఇ. ఎన్.సి లు అంజద్ హుస్సేన్,శ్రీనివాస్, రమేష్ బాబు తదితరులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నీటిపారుదల సి.యి లు,ఎస్.ఇ లు ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడూతూ వానాకాలం పంటలకు నీటి విడుదలపై రూట్ మ్యాప్ రూపొందించుకుని తక్షణమే అమలులో పెట్టాలన్నారు.సాగునీటి అంశంలో ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. నీటి విడుదల విషయమై నీటిపారుదల శాఖా మొత్తం దృష్టి కేంద్రీకరించి చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చూడాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో భారీ నుండి అతి భారీ వర్షాలు సంభవిస్తే ఎదురయ్యే పరిణామాల పట్ల ముందస్తు బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రధాన అనకట్టాల తో పాటు జలాశయాలు, కాలువలను అధికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా అధికారులు సన్నద్ధం కావాలని ఆయన ఆదేశించారు.వర్షా కాలంలో సంభవించే అతి భారీ వర్షాలకు గండ్లు పడకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు.విపత్తులు సంభవిస్తే తక్షణమే నష్టానివారణ చర్యలకు అధికారులు అప్రమత్తంగా ఉండి పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాంటి విపత్తులు సంభవించిన పక్షంలో మిగిలిన శాఖాలతో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ తక్షణమే స్పందిస్తూ నష్టనివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్.ఎల్.బి.సి పునరుద్ధరణ చర్యలు చెవుడుతున్నట్లు ఆయన వెల్లడించారు. సుమారు 10 కిలో మీటర్ల దూరం సొరంగమార్గం పనులు పూర్తి చేసేందుకు గాను చర్యలు తీసుకుంటున్నామన్నారు.తెలంగాణా రాష్టానికి జీవనాడిగా మారనున్న ఎస్.ఎల్.బి.సి పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని వివరించారు. ఆధునిక పరిజ్ఞానంతో పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపధ్యంలో జాతీయ భౌగోళిక పరిశోధనా సంస్థ (ఎన్.జి.ఆర్.ఐ)తో పాటు భారత భూగర్భ సర్వే సంస్థ(జీ. ఎస్.ఐ)ల సహకారంతో పనులు చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు.పునరుద్ధరణ పనులలో మునుముందు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా ఉండేందుకు గాను చేయనున్న ఏరియల్ లిడార్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.ఈ మేరకు ఎన్.జి.ఆర్.ఐ శాస్త్ర వేత్తలతో సమావేశం అయి సర్వేకు సంబంధించిన సాంకేతిక విధానాలను రూపొందించామన్నారు.పునరుద్ధరణ విషయంలో అయ్యో వ్యయం విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు.సొరంగం పనులలో అపారమైన అనుభవం కలిగిన మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ జనరల్ హర్బల్ సింగ్ ను నీటిపారుదల శాఖకు గౌరవ సలహాదారుగా నియమిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఆయన సాంకేతిక అనుభవంతో ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గంతో పాటు ఇతర సొరంగాలను పూర్తి చేసేందుకు దోహదపడతారని ఉత్తమ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పూడిక తీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.నీటి సామర్థ్యం పెంపింకందించేందుకు చేపట్టిన పూడిక తీత పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సంభవించే అతి భారీ వర్షాలతో ప్రమాదాలకు గురయ్యే వాటిని గుర్తించి అత్యవసరంగా పూడిక తీత పనులు చేపట్టాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్యాక్రాంతం అవుతున్న నీటిపారుదల శాఖా భూముల పరిరక్షణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్మెంట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ తో పాటు ఇంజినీరింగ్ రీసెర్చ్ లాబొరేటరీ వంటి సంస్థలకు చెందిన భూముల ఆక్రమణకు గురయ్యాయని అటువంటి ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఆయన ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్ తో నీటిపారుదల శాఖా భూములన్నింటిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు.ఏక్కడికక్కడ పురపాలక సంఘం,పోలీస్ అధికారులను ఈ డ్రైవ్ లో వినియోగించుకుని నీటిపారుదల శాఖా భూములను స్వాధీనం చేసుకోవాలన్నారు.శాఖాపరమైన అంశాన్ని ప్రస్తావిస్తూ పెండింగ్ లో ఉన్న డి.యి ల నుండి ఇ.ఎన్.సి ల వరకు వచ్చే రెండు నెలల్లో ఫించన్లు ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

# ఈశాన్య బంగాళాఖాతంపై కొనసాగుతోన్న అల్పపీడనం ద్రోణి

### రెండు రోజుల పాటు తెలంగాణలో మోస్తరు వర్షాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈశాన్య బంగాళాఖాతంపై ద్రోణి కొనసాగుతోంది. దక్షిణ కోస్తా ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం ఉండడంతో రెండు రోజుల పాటు తెలంగాణలో మోస్తరు వర్షాలు కురువనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో మరో మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 30 నుంచి 40 కి.మీ.వేగంతో గాలులు వీయనున్నాయి. తెలంగాణలో ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588